Sri Venkateswara, Andhra and Osmania Universities

TWO YEAR INTERMEDIATE COURSE

తెలుఁగు వెలుఁగు

రచయిత :

నండూరి బంగారయ్య

PUBLISHED BY

SRI VENKATESWARA UNIVERSITY

TIRUPATI

శ్రీ వేంకటేశ్వర బుక్ డిపో

ఫోన్ 663 తిరుపతి

Price : Rs. 2-00

(Please do not pay more than this price)

S.V.U. College
Library,
TIRUPATI.
Acc. No. 13547
Date 20/4/71

Printed at :

S.V.U. PRESS, TIRUPATI.

Published :

S.V. UNIVERSITY, TIRUPATI.

తెలుగు వెలుగు

మొదటి అంకము

ఏక రంగము

ప్రదేశము : అద్దంకిలో పోలయవేమారెడ్డి యభ్యంతరమందిరము
ప్రవేశము : ఆసీనులయి పోలయవేమన, ఎఱ్ఱాప్రెగ్గడ

పో. వేమా — మహాకవీ !

కాకతి రాజ్యవైభవము కన్నుల ముందట నాట్యమాడుచో
బైకొను భారతాభ్యుదయ భావము తెల్లను స్వప్నగాథలై
చీకటిలో ప్రతిధ్వనుల జేసి హసింపగ గృంగిపోవుచున్
వ్యాకులమొందు నాహృదయభారము దీరునె యెన్నడేనియున్ ?

ఎఱ్ఱాప్రెగ్గ — మొన్ననేకదా నాయకు లందరును ఏకమయి మరల నోరుగంటి సింహాసనమున ప్రతాపరుద్రసార్వభౌముని తనయుని ప్రతిష్ఠించిరి ? ఇక నేమి ? మరల నొక యాంధ్రసామ్రాజ్యమును స్థాపించి యనంతరము భారతవర్ష స్వాతంత్ర్య సంపాదనమునకై ప్రయత్నింపవచ్చును కదా !

పో. వేమా — ఏమి పునఃప్రతిష్ఠ ? శిథిలసౌధమునకు జీర్ణ స్తంభము బోటు పెట్టినట్లయినది. చిరకాలము నిలుచునని నాకుదోచదు. రాచకొండలో రేచర్లనాయడా ? విద్యానగరమున హరిహరరాయలా ? కోరుకొండలో కూనప నాయకుడా ? ఇంటికొక స్వతంత్రరాష్ట్ర మాయెను. ఇక నెక్కడి యాంధ్రసామ్రాజ్యము ?

ఎఱ్ఱాప్రెగ్గ — నిజమే. నీవు చెప్పినట్లు ఆంధ్రతేజము ఛిన్నాభిన్నము లయినది.

పో.వేమా — శరీరమున జవసత్త్వము లున్నంత వరకు ప్రయత్న
చేయలేదు. కాని నాజీవితమున ఆంధ్రసామ్రాజ్యస్థా
సిద్ధించు సూచనలు గానరావు.

ప్రాలెను ప్రొద్దు పశ్చిమపు వార్నిధిపజ్జకు ; సాంధ్యరాగముల్
మౌళిని దాల్చి రత్నమయమండనమై యలరారురోదసీ
లాలితరూపసంపదకు లాస్యము నేర్పె శశాంకమౌళి ; గో
పాలకదేవు డీ యెడల వత్సములన్ గృసజూడబోయెడిన్.

ఇహములేకున్న మానిరి. పరమయినను జూచుకొనవల

ఎర్రాప్రెగ్గ — నాకుజూడ ఇహపరముల రెండింటియందును నీకేకొ
గానరాదు. ఇప్పుడు పరమునకయి చేయవలసిన నూతన
మే మున్నది ? భక్తిరసోద్బోధకము లయిన పవిత్రగ్రం
నిర్మింపించి శివకేశవుల వాత్సల్యము నిదివరకే సం
కొంటివిగదా !

Pri

Pul

[ప్రవేశము ప్రతీహారి]

ప్రతీహారి — జయము ! జయము ! మహారాజా ! మహామంత్ర
దర్శనార్థము వేచియున్నారు.

పో.వేమా — త్వరగా ప్రవేశపెట్టుము.

ప్రతీహారి — మహాప్రసాదము.

[నిష్క్రమించును]

పో.వేమా — చూచితిరా ? ఎవంత సాహిత్యగోష్ఠి నాశించిన న
యంతరాయములు తటస్థించుచున్నవో !

[ప్రవేశము రామాప్రెగ్గడ]

పో.వేమా — ప్రధానిశేఖరా ! మోటుపల్లినుండి వార్తలేమైన దె

రామాప్రె — మహారాజా ! అంచెవేగు లింకను రాలేదు. అఖ్ఖ
డయిన మల్లారెడ్డి విజయమునుగూర్చి నా కెంతమాత్రవ

దేహములేదు. ప్రస్తుతః మంతకంటెను ముఖ్యమైన వేరొక యంశమును గూర్చి ముచ్చటింపవచ్చితిని —

పో. వేమా — ఏమది ?

రామాప్రె — ఏ మహామహుల తపోయజ్ఞాదులను నిర్విఘ్నముగ, గొన సాగించుటకై మే మీ లౌక్యకూపమున ప్రవేశింపవలసి వచ్చినదో అట్టి వేదమూర్తుల యార్తరావమును ప్రభువులకు విన్నవింప వచ్చితిని.

ఎర్రాప్రెగ్గ — వేమునిరాజ్యమున గూడ వేదమూర్తుల యార్తరావమా ?

రామాప్రె — మనరాజ్యమున గాదనుకొనుడు. రాజమహేంద్రవర ప్రాంతములలో మిక్కిలి యల్లకల్లోలముగ నున్నదని కోనసీమ బ్రాహ్మణులు మొరపెట్టుచున్నారు.

పో. వేమా — కోరుకొండలో కూనపనాయకు డుండనే యున్నాడుగదా !

రామాప్రె — ఆతనికి సైన్యబలము చాలకుండనున్నది. ఒక వంక మన్నెదొరలతోడను ఇంకొకవంక విజాతీయులతోడను బోరాడుట యాతనికి గష్టముగా నున్నది.

పో. వేమా — విషమపరిస్థితులు వచ్చినవే ! ఉన్న సైన్యములో కొంత భాగము మోటుపల్లి పోయినది గదా ! ధరణికోటనుండి యువరాజు కదలినచో రేచెర్లవారు నిలువనీయరుగదా ? ఏమి చేయవచ్చును ?

[ప్రవేశము ప్రతీహారి]

ప్రతీహారి — జయము, జయము మహామంత్రీశ్వరులకు ! ఇదిగో కమ్మ !

(అని చేతి కొక కమ్మ నందిచ్చి నిష్క్రమించును)

రామాప్రె — (చూచుకొని) మహారాజా ! మల్లారెడ్డి మోటుపల్లిని జయించిన శుభవార్త !

(అని లేఖను వేమారెడ్డి కిచ్చును)

పో. వేమా — (పరివి ఎఱ్ఱాప్రెగ్గడతో) మహాకవీ ! నే నింక నిశ్చిం
మరణింపవచ్చును.

ఎఱ్ఱాప్రెగ్గ — కాదామరి ! సప్తద్వీప వస్తు సందోహము గొని
యిచ్చు సముద్రుడు నేడు నీకు మరింత నెచ్చెలియయినాడు.

[ప్రతీహారి ప్రవేశించును]

ప్రతీహారి — మహారాజా ! శ్రీమతు యువరాజులుంగారు దర్శనా
వేచి యున్నారు.

పో. వేమా
ఎఱ్ఱాప్రెగ్గ } (ఒకరివంక నొకరు చూచుకొందురు)
రామాప్రె

పో. వేమా — ముందుగ వార్తబంపకుండ యువరా జింత తొం
వచ్చుటలో నేదోవిశేషముండితీరవలయును. సత్వరముగ ప్ర
పెట్టుము.

ప్రతీహారి — మహాప్రసాదము. (నిష్క్రమించును)

పో. వేమా — మానవజీవిత మెంత చిత్రమైనది ! అంతలో హర్ష
అంతలో నాందోళనము !

[అనపోతా రెడ్డి ప్రవేశించును]

అనపోతా — మహాకవీ ! నమస్కారము. సచివోత్తమా ! నమస్కార
తండ్రీ ! నమస్కారము.

పో. వేమా
ఎఱ్ఱాప్రెగ్గ } వత్సా ! చిరంజీవ !
రామాప్రె

పో. వేమా — కుమారా ! " మోటుపల్లి " " మోటుపల్లి " యని
వహోరాత్రములు కలవరించుచుందువుకదా ! ఇదిగో ! ఈ వ

కవి యాశీర్వచనబలముచే, నీ సచివోత్తముని మంత్రాంగబలముచే,
నీ పినతండ్రి బాహుబలముచే సది నేడు మనకు వశమయినది.
(అని కమ్మ చేతికిచ్చును)

అనపోతా — (చూచుకొని) పరమసంతోషము. ఆంధ్రాభ్యుదయ నాటకమున కిది నాంది.

పో. వేమా — కాని నీ వింత తొందరగా వచ్చుటకు కారణము దురూహ్యముగా నున్నదే?

అనపోతా — ఏమున్నది? మరల యుద్ధము సిద్ధము. అనపోతనాయడు జీవించియున్నంతదనుక మనకును, మనము జీవించియున్నంత దనుక అతనికిని మనశ్శాంతి యుండదను కొందును. "మా ధరణికోట మా కీయవలసిన "దని మరల వర్తమానము.

రామాప్రె — ధరణికోటను వారి తాతలు తండ్రులు గడించిరి కాబోలును.

పో. వేమా — నాయానా! ఏమి సమాధానము పంపితివి?

అనపోతా — నాయనగారియాజ్ఞ గైకొనకుండగనే సమాధానమా!

రామాప్రె — నా కొక యాలోచనము తోచుచున్నది. వెంటనే ప్రత్యుత్తరము బంపకబోయిన నెట్లుండును?

పో. వేమా — అట్లయిన నొక పద్ధతి నవలంబింతము. ఇప్పుడువచ్చిన వార్తాహారిని తూలనాడక "వారము దినములలో వర్తమానము చేసెద "మని చెప్పిపంపుము. వారము దినములయినవెనుక ఇం కొకవారము దినములలో సన్నచమూపతి వారికడకు మనరాయబారము గైకొని వచ్చునని వార్త బంపుము.

అనపోతా — రాయబార మేమని?

పో వేమా — యుద్ధమువలన కలుగు స్వజనక్షయము ధనవ్యయము ప్రజాపీడ మున్నగు నష్టములను వివరించి మన యన్యోన్యకలహ

ములు దేశమునకు క్షేమకరము కావని వారించుటకు.

అనపోతా — దానివలన ప్రయోజనముండు ననుకొందురా ?

రామాప్రె — తప్పు మనమీద నుంచుకొనక వారి మీద [illegible] మగుదుముగదా ?

అనపోతా — సామోపాయము నవలంబించుట వారికి మరింత యిచ్చునేమో ! ఏమైనను పోయినదూత సమయోచితవైన్యము వహింపవలెను.

రామాప్రె — కొంతకాలవిలంబనము మనకెట్లును ఆవశ్యకముగ

పో.వేమా — గడియ కొకయుద్ధమైనచో నిక నెక్కడ ? విదా పేరు చెప్పుకొని మాటిమాటికి మన మీ యాంధ్రదేశము సిక్తము గావింపవలసినదేనా ?

అనపోతా — ఇదివరకే దేశస్థితి బహుదుర్భరముగానున్నది.

ఖండాంతరంబుల ఖ్యాతి గాంచుచున్న
తెనుగువాణిజ్యంబు వెనుకబడెను;
మణిహేమరాశుల మునిగి తేలుచునుండు
నోడరేవులు గడ్డిబీడులయ్యె;
శ్యామల పరిధాన సస్యశోభను వీడి
భూదేవి నెత్తుట బొరలుచుండె;
శాంతిభిక్షాటన సలుపు ప్రాజ్ఞగణంబు
లన్యదేశంబుల నాశ్రయించె;

వేణువీణాస్వనంబుల వెల్లివిరియు,
పట్టణంబులు హాహారవంబుతోడ
నిండిపోయెను; యుద్ధంబు గుండె జీల్చి,
త్రావుచున్నది యాంధ్రుని రక్తమెల్ల.

పో.వేమా — "గోరుచుట్టు మీద రోకటి పోటు"టనినట్లుగ నున్నది.

కో..సీమబ్రాహ్మణుల యార్తరావమా ! ఇటు ధర

యుద్ధమా ! ఏమి చేయవచ్చును ? మల్లరథినీనాథుని వెనుకకు రమ్మనిన మంచిదికాదా !

అనపోతా — వలదు, వలదు. క్రొత్తగా స్వాధీనపరచుకొనిన ప్రదేశమున మనజయము స్థిరపరచుకొనుటకు కొంతకాలము పట్టును. మోటు పల్లి మనరాజ్యమునకు శ్వాసకోశము గదా !

పో. వేమా — మోటుపల్లి శ్వాసకోశము; ధరణికోట—హృదయకోశము; ఇందు దేనిని వీడుకొందుము ?

అనపోతా — ధరణికోటకు నే నుండనే యున్నానుగదా! ఎటు వచ్చినను కోటలో నాహారపదార్థములను నిలువచేసియుంచుకొనుట మంచిదని యాలోచించుచున్నాను.

పో. వేమా — ఇప్పుడు బొక్కసములో ద్రవ్యమంతగ నున్నట్లులేదే ? ఎంతసేపును మనబ్రదుకు యుద్ధములతోడనే సరిపోవుచున్నది గదా !

రామాప్రె — ద్రవ్యమునుగూర్చి సంకోచింప బనిలేదు. మన బాల్య మిత్రుడు అవచి దేవయ్యశెట్టి యున్నాడుగదా ! ఎంతద్రవ్యము కావలెనన్నను ఆతని యొదనుండి కొనిరావచ్చును.

పో. వేమా — బాగుగా జ్ఞప్తి చేసితిరి. వెంటనే ముప్పదివేల వరాలను బంపవలసినదిగ వార్తనంపుడు.

రామాప్రె — ప్రకృతము మనమీకోనసీమ బ్రాహ్మణులకార్యము నిలుప చేయుదము.

పో. వేమా — సచివోత్తమా! వలదు. వలదు. త్యాగధనులును తపోనిష్ఠులును అగు బ్రాహ్మణులయందేకదా విశ్వము సుప్రతిష్ఠితమై యున్నది. అట్టివారి యార్తరావమును పాలింపలేకున్నచో మన జన్మములు కాల్పనా ?

అనపోతా — మామ నూకారెడ్డి యున్నాడుగదా.

పో.వేమా — అవును. అయిదువేల పదాతివర్గముతో నూక కోనసీమకు బొమ్మనుడు. ధరణికోటకు నీవు చాలుం

అనపోతా — చాలుదును.

పో.వేమా — సరే, నీవు ముప్పదివేల వరాలను గైకొనిపో జాగరూకతతో వర్తింపవలయును. సుమా.

రామా|ప్రె — మహారాజా! నా దొక్కమనవి యున్నది.

పో.వేమా — అమాత్యశేఖరులు సెలవీయవలయును.

రామా|ప్రె — కాలముబహువిపరీతముగ గనవచ్చుచున్నది. ముగియువరకు నాకుగూడ ధరణికోట నివాసమున క వలయును. నాకిచ్చట కాలు నిలువకుండనున్నది.

పో.వేమా — కంటికి రెప్పవలె కుమారునిమీరు కాపాడెదమని కంటెనా!

రామా|ప్రె — అసహాయశూరుడగు యువరాజు కొకరిసాయము కాని ఏదోనెపముమీద అతని కీర్తిలో కొంత పంచుక నా కాశ పుట్టినది.

పో.వేమా — మీరింత చెప్పవలెనా? (కుమారునితో) అమాత నీకడ నున్నచో నిక గావలసిన దేమున్నది?

అనపోతా — నాయనగారూ! నాకది వరముగాదా!

పో.వేమా — నా కిక పూజకు వేళ యగుచున్నది.

ఎఱ్ఱా|ప్రెగ్గ, రామా|ప్రె — మహారాజా! మాకు సెలవు దయచేయుడు.

అనపోతా — నాయనగారూ! నమస్కారము. నాకాజ్ఞ నిప్పింపు

పో వేమా — (అనపోతారెడ్డితో) నాయనా! నీవు ప్రాజ్ఞుడవు. నీకుచెప్ప వలసిన దేమున్నది?

సేవ యొనర్చి యీ తెలుగుసీమకు రక్తము ధారపోయగా
దీవనమున్ గడించుకొని దీక్ష వహించిన స్వాతంత్ర్యము సం
భావనమై స్మరించుకొని భావిజనంబులు నాసమాధిపై
పూవులు జల్లగావలయు పుణ్య చరిత్రము నిర్వహింపుమా

(నిష్క్రమించును)

[రా — ఎర్రా — అనపోతా, అభ్యంతర మందిరమును గడచుటకు సూచకముగా కొంచెమీవలకువచ్చి నిలుచుండగ వెనకటి తెర దించవలెను.]

రామాప్రె — (అనపోతారెడ్డి భుజముపై చేయివైచి) వయసా దేండ్ల వడుచు కూచికి ఆరువది యేండ్ల ముదివగ్గును ముడిపెట్టిన ట్లయినది మన యిరువురి కాపురము ఎట్లు కడతేరునో తెలియకుండ నున్నది.

అనపోతా — (చిరునవ్వుతో) ఇరువురును కోరి చేసికొనిన వలపు పెండ్లి యైనచో నిబ్బందిలేదుకదా?

రామాప్రె — ముసలివారి కనుమానము మెండు. వడుచు వారికి సాహసము మెండు.

అనపోతా — పితృపాదులగు మీయాజ్ఞ నెన్నడైన నతిక్రమించితినా?

రామాప్రె — (అనపోతారెడ్డి గడ్డము పట్టుకొని) వత్సా! నీయీడున నున్నప్పుడేర్పరుచుకొనిన యాశయములలో నావగింజంతకూడ మేము సాధింపజాలక పోయితిమి.

అనపోతా — అనుకొనుచున్నారు. రెడ్డిరాజ్యమునకు మీరే కదా పునాది వైచినది?

రామాప్రె — మహారాజును నేనును బాల్యమిత్రుల మయినందులకు ఆంధ్రసామ్రాజ్య స్థాపనమును సంకల్పించితిమి. ఇంకను శంకు స్థాపనమైన గాలేదు. భావికర్తవ్యమంతయు యువకుడవగు నీ మీద నాధారపడియున్నది.

అనపోతా — అమాత్యశేఖరులు ఏదో చెప్పదలచుకొని చెప్పక నున్నారు. నాదగ్గరకూడ నింతదీర్ఘమైన యుపోద్ఘాత మావ మని తలచుట నా దురదృష్టమే.

రామాప్రె — వత్సా! అనుభవమును పురస్కరించుకొని యొకటి రెం నిన్ను కోరుచున్నాను. అవియైన నీక్షేమమునాశించి కోరుచున్న సాధారణముగ మీరెడ్డివంశజులకు అనుగ్రహము జనించిన కష్టమే. ఆగ్రహము జనించినను కష్టమే. వెనుక ముందు చూడరు. ఈ యుద్ధ సమయమున గ్రొత్తవారి నెవరినయి గోటలోనికి రానిచ్చుటగాని, సైన్యములోజేర్చుకొనుటగాని ప్రమ కరము గాదా ?

అనపోతా — మఱలా! మాడలా! చివరకిదియా మీరు కోరినది ! యనుజ్ఞ గైకొనకుండ ఎవ్వరిని కోటలో నడుగు పెట్టనీయన సేనలో జేరనీయను. సరియా!

రామాప్రె — ఇప్పుడు నీవు వెనుకటివలె ప్రతిదినము గృష్ణాతీరము కొంటిగ సంధ్యావిహారమునకై పోవుచున్నావా ?

అనపోతా — గీసిలోమాత్రము మహామాత్యులు నాకు గొంత యూ విడుపు నీయకతప్పదు. దినమున కొక్కపర్యాయమయిన కృష్ణా తరంగ పంక్తులలో లిఖితమయిన యాంధ్రదేశచరిత్రమును బఠింప కుండ నేనుండలేను.

రామాప్రె — ఇవి యుద్ధదినములుగదా యని ఆలోచించుచున్నాను. సింగమనాయని హత్యనుగూర్చి నీవు వినియేయున్నావు గదా!

అనపోతా — అట్లయినచో మనమిరువురము నొక్క సమయము చేసి కొందము. వారమున కొక్కసారి—అదియైనను చీకటిపడకుండ మందిరముం జేరుకొను పద్ధతిని – నాకనుజ్ఞ నీయవలయును.

ామా|ప్రె — పరమ సంతోషము. ఇన్నివిధములనిన్నిబ్బంది పెట్టవలసి వచ్చుచున్నదిగదా ?

ఃనపోతా — చూక్షేమమును యోజించి చెప్పుచున్నారు గాని మరియొకటి కాదుగదా? అన్నట్లు మరచితిని. అన్న చమూపతితో నేను కొన్ని యాంతరంగిక విషయములు ప్రస్తావింపవలసి యున్నది. నా కనుజ్ఞ నిచ్చెదరా ?

ామా|ప్రె — వత్సా! నీవు సర్వమును సంసిద్ధము గావింపుము. ఇంతలో నేను మహాకవులయొద్దనుండి సెలవు పుచ్చుకొని వచ్చి నిన్ను గలసికొందును.

ఃనపోతా — చిత్తము. సెలవు

(అని యిరువురకు నమస్కరించి నిష్క్రమించును.)

్రా|పెగ్గ — అన్నయొక పావనుడగు తండ్రికీత దధికుడగునుగాని తక్కువ గాడు.

ామా|ప్రె — ఆంధ్రసామ్రాజ్యమును పందెముగాసి ఇప్పుడు మూడు గుఱ్ఱములు పరుగెత్తుచున్నవి.

్రా|పెగ్గ — రాచకొండ, విద్యానగరము, నద్దంకియునా ?

ామా|ప్రె — అవును. భగవంతు డీతనికి చిరజీవితము ననుగ్రహింప వలయును గాని యీతనికొందిలో ప్రాణముండగ సామ్రాజ్యాధిపత్యము అద్దంకి దాటిపోనేరదు. చక్రవర్తి లక్షణములన్నియు నీతనికి సంపూర్ణముగ బట్టినవి.

్రా|పెగ్గ — చిరకాలమునకు వినదగిన మాటలు వింటిని.

ామా|ప్రె — మీరు నాకొక్క యుపకృతి చేయవలసి యున్నది.

్రా|పెగ్గ — మీకోరిక నెన్నడైన నిరాకరించితినా ?

ామా|ప్రె — వయసు ముదిరినకొలది పోలయవేముని కాముష్మికదృష్టి

యధికమగుచున్నది. దేశక్షేమమునాశించి మీరు దానివడి తగ్గింపవలయును.

ఎర్రాప్రెగ్గ — సాధ్యమగునా?

రామాప్రె — కవుల కసాధ్యముండునా? ఆంధ్రసామ్రాజ్య స్థా నిమిత్తము మీరామాత్రము శ్రమపడక తప్పదు.

ఎర్రాప్రెగ్గ — శక్తివంచనములేక ప్రయత్నించి చూచెదను. పరమే ఆంధ్రసామ్రాజ్యస్థాపనమున కాటంకములు కల్పింపకుము.

ఛిన్నాభిన్నములైన యాంధ్రుల యశశ్శ్రీపర్వతాగ్రంబు నా
కన్నీటన్ బ్రతిబింబితంబయి నమస్కారంబు గావించెడిన్;
ఎన్నో మూర్తుల దాల్చి విశ్వకథలో నేకాత్మతన్ బొల్చు నో
యన్నా! భిన్నమహాంధ్ర తేజమున కైక్యంబున్ బ్రసాదింపవే!

(ఇరువురును నిష్క్రమింత

తెలుగు వెలుగు

రెండవ అంకము

ఏక రంగము

[రంగము — రాచకొండలో అనపోతనాయని కొలువుకూటమునకు చేరియున్న యుద్యానవనము.

ప్రవేశము — భ్రమరాంబ, విజయాంబ]

విజయాంబ — (నిట్టూర్పు విడుచుచు) నేను విశ్వసింపను. నేను విశ్వసింపను. నేనేకాదు యీనాటి యాంధ్రజాతిని ప్రత్యక్షముగ జూచుచున్న వారెవ్వరును విశ్వసింపరు.

> కలలోని వార్త యీ తెలుగువీరుని కత్తి
> మగధరాజ్యము నేలి నెగడె ననుట;
> ఆకాశహర్మ్యమీ యాంధ్రజాతియశస్సు
> యవనసర్తకినోట నాడె ననుట;
> తలతిక్క ప్రాత యీ తెలుగుశిల్ప ప్రౌఢి
> వివిధజాతుల గురుపీఠ మనుట;
> పుక్కిటిగాథ యీ భూమండలం బెల్ల
> తెలుగురత్నములతో వెలిగె ననుట;
>
> ఇతరజాతుల పదముల కెరగియొరగి
> సేవజాలని యాంధ్రుని చేవ జూచి
> ఎవతె నమ్మును ప్రాచీనకవులసూక్తి?
> భారతీదేవి! యీ మృషావాద మేల?

భ్రమరాంబ — అక్కా! మనకీ చరిత్రగాథ లెందులకు? మరియొక కాలక్షేపమేదైన జూచుకొనరాదా?

విజయాంబ — చెల్లీ! ఆంధ్రక్షమామండలేశ్వరుడగు అనపోతనాయని యల్లారుముద్దుబిడ్డ కాంధ్రులచరిత్రమనిన ఇంత వైముఖ్యమని ఎన్నడును నేను గ్రహింపలేక పోయితిని.

భ్రమరాంబ — విజయయా! చల్లగాలి కుద్యానవనవిహార మొనర్పవచ్చిన మనకు చరిత్ర గాథలెందుల కంటిని గాని...

విజయాంబ — మతద్వేషములు ఈ దేశమున నడుగుపెట్టినది మొదలు మనకు చల్లగాలి యెక్కడిది? సంవత్సరము పొడుగునను రోహిణికార్తి యేకాదా?

భ్రమరాంబ — మరల నారంభమా?

విజయాంబ — ఉద్యానవనవిహారమా? ఇంకను ఆంధ్రులకుద్యానవన విహారమా? నందనోద్యానమువంటి యాంధ్రదేశము క్రమక్రమముగ నరకప్రాయమగుచుండగ ...

భ్రమరాంబ — అక్కా! నేను చెప్పదలచుకొనినమాట నీవు వినదలచు కొనలేదా?

విజయాంబ — భ్రమరా! చెప్పుము.

భ్రమరాంబ — అయిదారు దినములనుండి యేదో దీర్ఘవిచారమున నీవు మునిగియున్నట్లు తోచినది. అందుచే రవంత వనవిహారముపలన నేమైన లాభముండునేమో యని నిన్నిచ్చటకు దీసికొనివచ్చితిని.

విజయాంబ — చెల్లీ! నాయందలి యనురాగముచే నీ వెన్నిచికిత్సలో చేయుచున్నను లాభ ముండునని నాకుతోచదు.

భ్రమరాంబ — (చిరునవ్వుతో) వెనుకప్రబంధములలో విరహవేదన కెట్టి లక్షణములు చెప్పిరో అట్టి లక్షణములు నీయందగపడుచున్నవి. క్షమింపుము.

విజయాంబ — క్షమింపనక్కరలేదు. నీవు నిజమే పలికితివి. విరహ

వేదనమే నన్ను వేధించుకొని తినుచున్నది. మనోవ్యాధికి మందు లేదుకదా ?

భ్రమరాంబ — అదేమిమాట? విరహమునకు ప్రియసమాగమమే మందని పెద్దలు చెప్పుదురు.

విజయాంబ — ప్రియసమాగమ మసాధ్యమైనచో ?

భ్రమరాంబ — అసాధ్యమా ? ఆంధ్రక్షమామండలేశ్వరుని పుత్రిక కసాధ్యమా ? అక్కా ! నీయందలి భక్తిచే నీకయి నేనెంతటి యసాధ్యము నయినను సాధించి తీరెదను.

విజయాంబ — తీర నామనోరథము తెలిసినవెనుక నీకీ నిశ్చయము నిలువదు సుమా ?

భ్రమరాంబ — నీవు దేవకుమారుని వరించియుండవుకద ?

విజయాంబ — దేవకుమారులకుగూడ దుస్సాధ్యమగు పదార్థమును నేను వరించితిని.

భ్రమరాంబ — (చిరునవ్వుతో) పదార్థమనుచున్నావు నపుంసకలింగమును వరించితివా ?

విజయాంబ — త్రిలింగాతీతమగు వస్తువును నేను వరించితివి.

భ్రమరాంబ — బ్రహ్మపదార్థమును వరించితివా ?

విజయాంబ — నేను వరించిన వస్తువు బ్రహ్మపదార్థము కంటెను దుర్లభము.

భ్రమరాంబ — చిన్నప్పటినుండియు నీవు నాపయి వర్షించు ననురాగమును బట్టి నన్ను వేపుకొని తినుటలో నీకింత పాండిత్యమున్నదని యెరుగనైతిని.

విజయాంబ — చెల్లీ! ఆంధ్రాభ్యుదయమును నేను త్రికరణశుద్ధిగ వరించితిని దానిని సాధించుటకు నీవేమయిన సాయము చేయగలవా?

భ్రమరాంబ — ఇదేదో సామ్యము చెప్పిన తరువాయిగ నున్నది. ఏ
భ్యుదయ మనగ దాని కేమి కన్నా? కాలా?

విజయాంబ — అన్నియునున్నవి. చూడనేర్చినవారికన్నియు ను

భ్రమరాంబ — నీమాటలు వినినకొలది నాకు మతిపోవుచున్నది.

విజయాంబ — ప్రకృతము జరుగబోవుచున్న ఈధరణికోట యుద్ధ
గలవా? అట్లయినచో నాంధ్రాభ్యుదయము తనంత తానే
గోచరించును

యుగయుగంబులుగా దనయూర్మిమాలి
కల మహోన్నతశిఖరముల్ గౌగిలించు
నాంధ్రులచరిత నేడు నాయాత్మలోన
లీనమై దివ్యనందేశ మీనుచుండె.

భ్రమరాంబ — సర్వసేనాధిపత్యము మీ జనకునిదే గదా! ఆయనతో
వాదింప లేక పోయితివి?

విజయాంబ — వాదింపకేమి? ఎన్నోవిధముల వాదించితిని. కాని ఏ
యేమిచేయుటకును స్వతంత్రుడు కాడు. గదా! అందుచే ని
యించుచున్నాను. నీమాటను మీనాయనగారు తప్పక
చేయుదురు.

భ్రమరాంబ — అక్కా! నిజము చెప్పవలదా? నాయనగారితో మాటాడ
నాకు ధైర్యము చాలదు. అదిగాక ఆడువారికి మన కీ రా
వ్యాపారములతో నేమిజోక్యము?...

విజయాంబ — నేను చేసిన చరిత్రబోధన మంతయు వృథమై పోయి
అదిగో ఆ కనబడుచున్న భవనము పేరేమో యెరుగుదువా?

భ్రమరాంబ — అదినాయనగారు కొలువుండు భవనముకాదా?

విజయాంబ — అవును. దానిపేరేమో నీవెరుగుదువా యని య
చున్నాను.

భ్రమరాంబ — రుద్రమ నగరు కాదా ?

విజయాంబ — పురుష వేషమునుధరించి ఈయాంధ్రభూమండలమునంతను యేకచ్ఛత్రాధిపత్యముగనేలిన రుద్రమదేవిపేరుగ నది నిర్మిత మయినది.

భ్రమరాంబ — కానిమ్ము.

విజయాంబ — ఆమెకు సజాతీయులమని చెప్పుకొనుటకు నీకు లోలోన లజ్జవొడముట లేదా ? రుద్రమదేవితో బోల్పతగిన వీరులును పాలకులును మగవారిలో నెందరుందురో ?

భ్రమరాంబ — సరి ఎక్కడనో నూటికొకతె కోటికొకతె-ఉండిననేమాయె?

విజయాంబ — అట్లు త్రోసివేయకుము. "ఆర్యధర్మమునకు గ్లాని కలుగ నున్నప్పుడు కుమారునిచే విజాతీయులను పారద్రోలించి స్వధర్మ మునురక్షించితి"నని గర్వముతో జయస్తంభము నిలిపిన గౌతమి యిప్పటికిని ఆంధ్రహృదయసింహాసనము నధిష్ఠించి రాజ్యము చేయుచున్నదికాదా ?

భ్రమరాంబ — నీ వెన్నిచెప్పుము. నాయనగారితో వాదించుటకు నాకు ధైర్యముచాలదు. అదిగాక ప్రకృతిసిద్ధముగ నాడుదానికిని మగ వానికిని ఎంతో తారతమ్యమును భగవంతుడే కల్పించినాడు. ఈ నాడు ప్రకృతికి విరుద్ధముగ మనము వర్తించినచో దేశమున కుప ద్రవకరమని నాయభిప్రాయము...

విజయాంబ — ఏదో యొకయంశమునసయిన నీయభిప్రాయ మనునది యొకటి యున్నందులకు పరమ సంతోషము. నాకు సెలవిమ్ము.

భ్రమరాంబ — అక్కా! యెక్కడికి బోయెదవు ? అదిగో ! మోసాలలో నయిదుమ్రోగుచున్నది. పేరోలగమునకు నిర్ణీతసమయము సమీపించినదిగదా? మనము దానికి బోవలె ననుకొంటిమిగాదా?

విజయాంబ — లక్కబొమ్మలవలె గూరుచుండుటకు నే
 బోనేల? ఇదిమాత్రము ప్రకృతివిరుద్ధముగాదా? ఇ
 సిద్ధమయిన స్థానము అంతఃపురమేకాదా.

భ్రమరాంబ — (విజయాంబను గౌగిలించుకొని) విజయా
 వచ్చినదా? అవకాశమునుబట్టి నీయాజ్ఞ నెరవేర్చెద:

విజయాంబ — (తనలో) ఇది నాకన్నీళ్లు తుడుచుట కన
 (ప్రకా) నాకించుక తలనొప్పిగ నున్నది. నన్ను పో

భ్రమరాంబ — (తనలో) ఒకవిధముగ నీమె సభకు ర
 మేలేమో!

[ప్రవేశము గన్నమనీడు]

గన్నమనీ — మీరింకను ఇక్కడనే యున్నారా? అవల
 ప్రారంభమగు చున్నదే!

భ్రమరాంబ — అక్కకు తలనొప్పిగనున్నదట. అమెను
 మన మిరుపురమును నిండోలగమునకు బోవుదము.

గన్నమనీ — అయ్యో! అక్కా! నీకు తలనొప్పివచ్చినదా?

విజయాంబ — (తనలో) నాతలనొప్పి యీనాటు వచ్చినదిగ
 ద్రోహమున కాదిపీఠమగు మీయింటిలో నెప్పుడటుగు
 అప్పటినుండియు నున్నదే! తల్లీ! ఆంధ్రమాత!

నీవు సమస్తకాంత వినిర్మల దివ్యయశస్సరస్సులో
కేవల రాజహంసివయి క్రీడ యొనర్పగ జూచుభాగ్య మీ
సేవకురాలికిన్ గనరుసేయక పోయినవోయె; నిత్య సౌ
ఖ్యావహయుష్మ దార్ద్రహృదయంబున నొండొకతావు చూపు.

(ప్ర) అవునన్నా! నాయొడలిలో బొత్తిగా ననారోగ్యము
 పోయి రవంత విశ్రమించెదను....

[నిష్క్రమి

(తెరలో వైతాళికులు)

చేసితి రక్తతర్పణము చేతులలారన్ ఇట్టిపట్టిగా
సేనను దుష్టరాజులకు మృత్యుదమాలలనావిహారవి
న్యాసము జూపి చూపి కలనన్ నటియించెడి ఖడ్గపుత్రికా
వాసము దిక్కులన్ మెరయ నాంధ్రధరారమణీమనోహరా!

[అంతట తెర యెత్తగ అనపోతనాయని పేరోలగము, ప్రవేశము ఉచితాసనములపయి గూరుచుండి అనపోతనాయడు, మాదానీడు మంత్రులు ఇతరోద్యోగులు, భ్రమరాంబ గన్నమనీడు కొలువు ప్రవేశించి యథ్హాసనముల పయి గూరుచుందురు.]

మాదానీ — సాధు! వైతాళికా! సాధు! చక్కగా వంచించితివి.

కొలని ప్రతాపరుద్ర నృపకుంజరు డిచ్చిన విద్య పేర్మికిన్
తెలుపము గూర్చు నీ సహజశేముషి యాంధ్రుల కల్పవృక్షమై
వెలయ స్వధర్మ రక్తిమెయి వీరశిఖాయము నాంధ్రలక్ష్మికిన్
గొలు వొనరింపగా ఐనుచు క్రొల్వలి వీ వనపోతభూపతీ!

అ.పో.నా. — కుమారా! మనమెంత దీక్షతో ఐనిచేసినను ఆంధ్రలక్ష్మికివి యనుకూల దినములుగ గానరావు. ఈ రెడ్లయొద్దనుండి వార్త వచ్చినదా?

మాదానీ — ఇంకను రాలేదు.

అ.పో.నా. — రాదు. రానేరాదు.

మాదానీ — ఈ దినముతో వారు కోరినగడువు ముగియును గదా?

అ.పో.నా. — ఇట్టివి ఈవర కెన్ని గడుపులుముగియలేదు? అబ్బ! అబ్బ! ఏమిగర్వము! ఏమి స్వాతిశయము! తమకంటె గోబ్రాహ్మణ హితైకతత్పరులు లేరనియు తమకంటె దానకర్ణులు లేరనియు...

మాదానీ — అన్నగారూ! వారి ననవలసినపని యేమున్నది? పామునకు పాలుపోసి పెంచినట్లు వారికి రాజాశ్రయమిప్పించి మన మీ దేశమున కింత ముప్పు దెచ్చి పెట్టితిమి.

అ.పో.నా. — అటు లనకుము. నేను మొదటినుండియు ప్రతిఘటించుచు యున్నాను. శిష్యవాత్సల్యముచే గొలని ప్రతాపరుద్రులే ఈ దేశోపద్రవమును దెచ్చి పెట్టినారు.

మాదానీ — గురునింద మన కెందులకు? వారు మాత్రము భవిష్యత్తు కలగాంచిరా?

అ.పో.నా. — అటు లనకుము. పూవు పుట్టినప్పుడే వాసన తెలియును. ఈ దేశద్రోహచింత వారి కనాదిసిద్ధము గాని యీనాడు పుట్టుకొ వచ్చినది కాదు. పలుకుబడియందు, పరాక్రమమునందు, ప్రాభవమునందు, అన్నిటియందును మనకంటె నధికులమను గర్వము వారి కున్నది.

మాదానీ — పులినిచూచి నక్కవాత పెట్టుకొనినట్లున్నది. మనము బ్రాహ్మణుల కగ్రహారము లిచ్చిన వారును బ్రాహ్మణుల కగ్రహారము లిచ్చుటా?

అ.పో.నా. — వీని నన్నిటిని అటుండనిమ్ము! చక్రవర్తి యాజ్ఞను తిరస్కరించుటకు వారి కెన్నివేల గుండెలుండవలెను? ఎవరికి వారే యనుతీరున నాయకులుండగ నింకను నాంధ్రసామ్రాజ్యస్థాపనమా! ఇంతకు నాంధ్రజాతి యదృష్ట మిట్లున్నది.

[ప్రవేశము ప్రతీహారి]

ప్రతీహారి — దేవా! అద్దంకినుండి యన్నారెడ్డిగారు రాయబారము తెచ్చినారట.

మాదానీ — సత్వరముగ ప్రవేశపెట్టుము.

ప్రతీహారి — చిత్తము.

(నిష్క్రమింపగ నన్నారెడ్డి యీక్రింది పద్యమును చదువుచు బ్రవేశించును.)

అన్నారెడ్డి —

సీ. ప్రాచీనఋషులకు పాఠముల్ సెప్పగా
జాలిన వేదార్థసారమతులు
సజీవశిలలచే నృత్యమాడింపంగ
నేర్పు గల్గిన కళానిపుణమతులు
పరవీరశిరముల బంతులాడించుచు
క్రీడింప నేర్చిన వాడిమగలు
సర్వసర్వంసహాచక్రపాలనమైన
నడిపింప నేర్చిన నాయకులును

గీ. కలరు పెక్కండ్రు తెనుగుభూములను నేడు ;—
ఉండి ఫలమేమి ? వారిలో నొక్కరుండయిన,
ననుదినంబు గృహించు నీయార్తరావ
మాలకింపదలంపరో యాంధ్రమాత !

(అనపోతనాయకునితో) నాయకాగ్రణీ! నమస్కారములు.

గన్నమనీ — (తనలో) మహారాజా యనినచో నాలుక పడిపోవును కాబోలును.

అ.పో.నా. — అన్నచమూపతీ! నీ వాయాసనము నలంకరింపుము. మీ సీమలోని ప్రజలకు సేమమేకద ?

మాదానీ — (తనలో) అన్నగారు తగినశాస్తి చేసినారు. ప్రజల సేమము నడుగుటచే ప్రభువుల నుపేక్షించుట కాదా ?

అన్నారెడ్డి — ఏమి చెప్పను ?

ఉ. లేవు; తెనుంగుబిడ్డలకు లేమి దొలంచెడి మంచిరోజులే
రావు; సమీపజాతులకు రాజ్యమొసంగుచు స్వీయలబ్ధికై
పావనమాతృదేశపదపంకజముల్ నురుమాడుచుండు నా
శావిలచిత్తు లీయెడల నాంధ్రుల నాయకులై వెలుంగఁగన్.

మాదానీ — (తనలో) కల్బరగి సుల్తానుతో జేసికొనిన సంధికై యీతడు మమ్మెత్తి పొడుచుచున్నాడు. కానిమ్ము. దీనికి తగిన సమాధానము నన్నగారే ఈయవలయును.

అ.పో.నా. — ఇప్పటికయినను ఆంధ్రాభ్యుదయమును గూర్చి మీ దమ్ముల కింతదీక్ష యుదయించినందులకు సంతసింపవలసి.

అన్నారెడ్డి — మాకెంతదీక్ష యున్ననేమిలాభము? ఇంతను ? దేవతలకు దయపుట్టలేదుగదా!

గీ. ఎంత కాలము నుండి యో స్వాంతమందు
కరము గట్టిన యాంధ్రైక్యకాంక్ష దీర,
సీమ లొండొంటిఁ గౌగిట జేర్చుకోవ
నడ్డపడ బూను గ్రహముల కంజలింతు.

అ.పో.నా. — నిజముగ నడ్డపడుచున్నవా రెవరో మీ యన్నదిః చెప్పవలయును.

అన్నారెడ్డి — మేము చెప్పెడు సమాధానము మీకు రుచింపదేమో మా సంకోచము.

అ.పో.నా. — నోటికి కొంత హద్దుండవలయును. ధరణికోట కప్పగించవలసినదిగ సార్వభౌమునియాజ్ఞ మీ కందిన లేదా?

అన్నారెడ్డి — ఆశకు గొంత మితి యుండవలెను. చక్రవర్తి చెప్పుకొని భూమండలమునంతను కబళింప జూచినచో నోరు వలదా?

అ.పో.నా. — చెల్లుబడి యున్నది గనుకనే యాశించుచున్నాము.

అన్నారెడ్డి — అక్కడనే యున్నది కీలకము. నాయకులలో ఎవ వారే చెల్లుబడి గలవార మనుకొనుచున్నారు. అదే యీ పట్టు ముసుకు కంతకును హేతుభూతము.

చ. వందని మొక్కి వేడెదను; వైభవత్స్పష్ట నటించి చూడుమా;
కలహము మాతృభూమికి వికాసము గూర్చదు; వెల్గనీదు శ్రీ
తెలుగుధాత్రికిన్ విపులతేజ మొసర్చిరి కాకతీయులున్
గొలిచెదనాడు—తద్యశస్యము గోల్పడనేల విశ్వైక వైభవా?

అ.పో.నా. — ఓయీ! పరోపదేశమున మీయన్నదమ్ములు చూపుచున్న పాండిత్యములో సగమైనను స్వాచరణమున జూపిన నెంత యందముగ నుండెడిది?

అన్నారెడ్డి — వంశపారంపర్యముగ మా యధీనముననున్న ధరణికోటను మారుమాటాడక మీకర్పించినచో నక్కడకు మేము ప్రశంసార్హుల మగుదుము కాబోలును. మీ కోరిక—మావరకు పోనేల—మీకై నసక్రమముగ దోచుచున్నదేమో—ఒక్కమా రాత్మ పరీక్ష చేసి చూచుకొనుడు.

గన్నమనీ — నాయనగా రుపేక్షించినకొలదియు నీ రెడ్డి తెగనీలుగుచున్నాడు.

మాదానీ — కుమారా! నీ పూరకుండుము...

అన్నారెడ్డి — నాయకాగ్రణీ! నామాటలు పెడచెవిని బెట్టకుము. ఈ ధరణికోట పేరు చెప్పుకొని ఇంతవరకు నడచిన స్వజనక్షయమునకు ధనవ్యయమునకు మేరలేదుకదా! మనలో మన మిట్లు కలహించుకొనుచుండగ నన్యజాతులకు లోకువగుటలో నాశ్చర్యమేమున్నది!

ఉ. పుట్టితి మాంధ్రభూమినయి పుణ్యములెన్నడొ చేసినేసి; చే
పట్టితి మార్య ధర్మముల; భారతభూమి సముద్ధరింపగా
గట్టిన కాకతీయ ప్రభువులకు గాకతిరాజ్యము ముద్రవెట్టగా
నెట్టితి మిన్ని నాళులును; నీతిదలంపు, వివేక మేటికిన్?

అ.పొ.నా. — శుష్కప్రియులును, శూన్యహస్తములును ప్రయోజనకారులు కానేరవు. ధరణికోటను మాకర్పించి మరి మాటలాడవలయును...

అన్నారెడ్డి — దేశక్షేమమును యోజించి మేము ప్రార్థించిన కొలదిని మీరు బిరుసెక్కుచున్నారు. ధరణికోట నర్పించి మాటలాడవలయునుగా?

అ.పో.నా. — ఎన్నో శతాబ్దములుగ నాంధ్రరాజవంశములు తమకీ ధనమును నిక్షేపించు కొనుచు వచ్చిన యమూల్యరత్నపేటిక ఈ ధరణికోట. అట్టివిజ్ఞానభాండారము మా పాలనమున నుండుట గాని మీ పాలనమున నుండుటకు తగదు.

అన్నారెడ్డి — ఒక్క దేశమున నొక్కజాతిలో నుదయించి ఒక్క సామ్రాజ్యమును సేవించి యొక్క ధర్మము నవలంబించుచున్న మనము అన్నదమ్ములవలె నుండవలసి యుండగా విజాతీయుడగు కల్బరి సుల్తానుపయి చూపునభిమానమయిన మాపయి చూపకుంటిరే ?

అ.పో.నా. — అతపోతనాయని యాజ్ఞ సుగ్రీవాజ్ఞ. అది చెల్లి తీరవలసినదే.

అన్నారెడ్డి — తీర నాపత్సమయమున మీరు నమ్ముకొనిన తురుష్కులె మిమ్ము ద్రోహము చేయుదురు సుమా ?

అ.పో.నా. — నా చెవులకు తాళముపడినది. అతాళము తీయుటకు ధరణి కోటయొక్కటే సాధనము. అంతవరకు మీ మనవులను నేను వినదలచుకొనలేదు.

అన్నారెడ్డి — నే చేయుహితబోధను మనవులుగా గ్రహించుట మీ నిరహంభావత్వమునకు నిస్సందేహమయిన తార్కాణము.

అ.పో.నా. — ఓయీ! నీవుగావున ఇంతవరకు మాటాడనిచ్చితిని.

అన్నారెడ్డి — నీవుగావుననే ఇంతవరకు నుపేక్షించితిని.

మాదానీ — ఆఁ! ఏమి నీ కండకావరము ?

అన్నారెడ్డి — కండకావర మెవరిదో విస్పష్టమగుటలేదా ? చక్రవర్తిని త్రోసిరాజనుటా? ఆపయి తోడినాయకుల నవమానించుటా? అటు తరువాత ధరణికోట నాక్రమింపజూచుటా? ఎంత కండకావరము గాకున్న నంతవరకు సాహసింపగలము ?

ఏల నిమీలితాక్షివయి యేడ్చెదవమ్మ తెనుంగుమాతృకా!
"క్రోలుచు పాలు రొమ్ము పడగ్రుద్దె" నటంచు జనోక్తి చేసి నీ
పాల నిజంబొనర్పగ భవత్సుతులెల్లరు నుద్యమింపగా
నేల వృథా ప్రయాసనుగ నేడ్చెదవమ్మ సుధామయస్వినీ!

(నిష్క్రమించును)

గన్నమనీ — నాయనగారూ! ఈ ప్రేలరి నిట్లు పోనిచ్చెదరేమి?

మాదానీ — నాయనా! దూతను శిక్షింపరాద గదా?

అ.పో.నా. — మాధవా! చూచితివా? ఎంతమాటయనినాడో! కండకండలుగ నీతని దేహమును చీల్చి కాకుల కెగురవైచినగాని నా "కండ కావరము" శాంతింపదు సుమా?

మాదానీ — ఈతనిని జీల్చిన ప్రయోజనమేమి?

అ.పో.నా. — మరియెవరిని చీల్పవలెనండపు?

మాదానీ — ఈతని కీమాటలు నేర్పిపంపినవారిని చీల్పవలెను.

అ.పో.నా. — పోలయ వేమారెడ్డినా?

మాదానీ — తండ్రినొక్కని తలదరిగినచో ఇంకను కుమారరత్నము జీవించియుండునుగదా! కుమారుని వధించినచో అది తండ్రికిగూడ చిత్రవధ యగునుగాదా?

అ.పో.నా. — అటులయినచో వధించుట కంటెను జీవగ్రాహత్వము త్తమ పక్షముగాదా?

మాదానీ — అట్లయినచో నో సభాసదులారా!

ఓలగమిచ్చు నగ్రజునియుల్లము పుల్లగిలంగ నాడె నే
ప్రేలరిరెడ్డి దౌత్యమను పేరిట నాతని కగ్రజన్ముడౌ
పోలయవేమనాయకుని పుత్రశిరోమణి గట్టి తెచ్చి మీ
మ్రోలను నిల్పనేని మరముట్టను ఖడ్గము విశ్వసింపుడీ!

విజయదుందుభి మ్రోగించుచుగాని ఈ యాస్థానమున మరల నడుగుపెట్టను.

(అని ఖడ్గహస్తుడయి కొలువు వెల్వడును. కొలువు వెల్వడ ఓక క్ష ముగ, వెనుకటి తెరదించవలెను. అతడు పరిక్రమించుచుండగ కెదురుగ ప్రవేశము పోతరాజు).

పోతరాజు — దేవా! మనవిజయము మాయమైనది. మనవి మాయమైనది.

మాదాసి — (తనలో) ఏమి యీదురుపశ్రుతి! (ప్రకా) మంత్రిశ మీమాటలు నాకర్థమగుటలేదు. విజయమేమి? మాయ యేమి?

పోతరాజు — విజయాంబ యెక్కడకేగినదో తెలియవచ్చుటలేదు. నిగ్రహము చూపవలె ననుకొన్నను మిమ్ములను చూడగ దుఃఖ మాగనదికాదు.

మాదాసి — విజయాంబ మాయమైనదా? విజయాంబ మాయమై (అని చదికిలబడి) హా! ఇంకేమున్నది? నాపాలిటి భాగ్య మాయమైనదా? అమాత్యపుంగవా! మీరు జాగ్రదవస్థ మాటాడుచున్నారా?

పోతరాజు — అంతఃపురమంతయు రోదనముతో నిండిపోయినది. నన్నిదిక్కులకు బంపితిని. నాకు మతిపోయినట్లుండి వచ్చితిని.

మాదాసి — నాకు ప్రాణమే పోవుచున్నది.

పోతరాజు — మీకామె యనిన పంచప్రాణములును. నేనెరుగనా? వార్త మీకెంత జాగరూకతతో చెప్పవలెననుకొంటినో యకస్మాత్తుగను జెప్పితిని. నాకు నిజముగ మతిభ్రమించి

మాదాసి — అమ్మా! నీసౌందర్యమును, నీసౌశీల్యమును, నీప త్యమును ఏగోదావరి పాలుచేసితివో కదా!

పోతరాజు — మీరుకూడ నట్లు వాపోవుట ధర్మమా?

మాదాసీ — చనిపోవునప్పుడామెతండ్రి నాచేత చేతిలో చేయివేయించు కొనెను. హా! ఇంకేమున్నది? నాకు గురుద్రోహపాతకము సిద్ధించినది.

పోతరాజు — ఇంతకును వెదకబోయిన భటులు వెనుకకు రానేలేదుగదా! ఇంతలో మీరు తొందరపడనేల?

మాదాసీ — ఆమె స్వభావము మీకుఁ దెలియక యనుకొనుచున్నారు. మహాసాహసురాలు.

పోతరాజు — ఆమెకును మీకును ఏనాడును నేదయిన వివాదము నడచినదా?

మాదాసీ — ఆహా! అదేగదా ఇంత పుట్టిమునుకకును కారణము?

పోతరాజు — వివాద మేవిషయమునుగూర్చి?

మాదాసీ — ధరణికోటమీదికి దండయాత్ర ధర్మముకాదని యామె, అగునని నేను.

పోతరాజు — సరి ఇక తెలిసినది.

మాదాసీ — అయ్యయ్యో! ఎంతపని చేసినది? ఎంతపని చేసినది? అమ్మా! చనవుచే నంతతీవ్రముగ మాటాడుచుంటి వనుకొంటిని గాని ఇంతపని చేయుదువని యెరుగనైతిని.

పోతరాజు — ఆహా! ఆమె ముఖారవిందము నాకన్నులగట్టినట్లగపడు చున్నది.

మాదాసీ — అమాత్యశేఖరా! అది దేవతావిగ్రహముకాని మానవ విగ్రహము కాదు.

పోతరాజు — ఎంతదుర్దశలో నున్నవానికయినను ఆముఖమును వీక్షించినచో స్వర్గసోపానము లధిష్ఠించుచున్నట్లుండును.

మాదాసీ — ఆమెవ్రాసిన చిత్తరువుల నెన్నడైన మీరు తిలకించితిరా?

పోతరాజు — ఆ నడుమ "స్వయంప్రభస్వర్గారోహణము"ను నాకు చూపినది. అద్భుతముగ నున్నది. ఆకవిత్వము వ ఏమి పేశలమైన వాక్కు !

మాదానీ — అన్నియు నున్నవి. అంచునకు తొగరే లేదు. టభిమానములేకున్న బ్రతికిపోయి యుందుము అమాత ఆమె మాయింట మరల నడుగుపెటు నదృష్ట మబ్బునం

పోతరాజు — అధైర్యపడిన నేమిలాభము ? నాశక్తివంచ ప్రయత్నించెదను. ఆమెను మరల మీసన్నిధికి జేర్ప ధైర్యము నాకున్నది. అంతవరకు ననుగ్రహింపవలయు

(అని మాదానీకి చేయూత నీయగ నిరువురు నిష్క్ర)

తెలుగు వెలుగు

మూడవ అంకము

మొదటి రంగము

[రంగము : ధరణికోటలో నొక పేదరాశి పెద్దమ్మ యిల్లు.

ప్రవేశము: పెద్దమ్మ, పురుషవేషమున విజయాంబ]

విజయాంబ — అవ్వా! అగత్యము లేనిదే యబద్ధమాడితివే? నేను మీ పెత్తండ్రికుమారుడనని యెందులకు జెప్పితివి?

పెద్దమ్మ — నాయనా! నీకు దెలియదు. ఆవచ్చిన వారెవ్వరో యెరుగుదువా?

విజయాంబ — ఎరుగను. ఎవరువారు?

పెద్దమ్మ — ప్రచ్ఛన్నవేషముననున్న మంత్రిశేఖరుడని నా యనుమానము.

విజయాంబ — మహామాత్యుడు రామాప్రెగ్గడ ఈతడేనా? ఈతనికీర్తి చిరకాలమునుండి వినుచున్నాను. అద్భుత ప్రతిభాశాలియట గాదా?

పెద్దమ్మ — ప్రతిభాశాలియే గాని...

విజయాంబ — కాని యని యూరకుంటి వేల?

పెద్దమ్మ — తననీడచూచుకొని తాను భయపడునంతటి యనుమానగ్రస్తుడని చెప్పుకొందురు.

విజయాంబ — మిక్కుటమైన రాజభక్తి బహుళః అట్టియనుమానమునకు

హేతువు గావచ్చును. ఇప్పుడీ ప్రశ్నన్ను సంచరణ ప్రయోజన మేమి ?

పెద్దమ — నీవుచెప్పనే చెప్పితివిగదా ! రాజకార్యమనిన నిద్రాహారములక్కరలేదు. ఇవి యుద్ధదినములుగదా. శత్రుపక్షమువారు మారువేషమున నగరమున ప్రవేశి ంనుగొనుటకు.

విజయాంబ — అలాగుననా? నా యాలోచన మంతవరకుపోలేదు. నానిమిత్తము నీవబద్ధమాడవలసి వచ్చినదే ?

పెద్దమ్మ — వ్రతము చెడినను ఫలముదక్కినట్లు తోచదు. నాతడు విశ్వశించినట్లు కనంబడదు. ఇంకొక్కముహూర్త నీ విచ్చట నాలసింపవలదు. ఏదో విధముగ బయటపడవ

విజయాంబ — ఇప్పుడంత భయకారణమేమున్నది ?

పెద్దమ్మ — లజ్జనకుము. ఆతడు మరల రావచ్చును.

విజయాంబ — రానిమ్మ. వచ్చి ఏమిచేయును ?

పెద్దమ్మ — అబ్బబ్బ! నీధోరణి నీదేకాని ఒకరుచెప్పినమాట నిన్ను కారాగృహమున బంధించినను బంధింపవచ్చును చిక్కులున్నవి. నీకు తెలియదు.

విజయాంబ — నాజన్మమున చిక్కులు ఈనాడు క్రొత్తగ వచ్చి కావు. చిక్కులతో బుట్టి చిక్కులతో బెరుగుచున్నాను.

పెద్దమ్మ (విజయాంబ గడ్డము పట్టుకొని) నామాట వినం నాయనా! నిన్ను చూడగ మానాయన జ్ఞప్తికి వచ్చు ఇట్టి సుకుమారదేహము చెరసాలలోనుండగ నేనుచూడతె

విజయాంబ — ఇంకొక పట్టణమున ప్రాసాదాగ్రమున వసించుట పట్టణమున కారాగృహమున నుండుట యైనను సౌఖ్యప్ర

పెద్దమ్మ — అయ్యో వెఱితండ్రీ!

విజయాంబ — వెఱ్ఱియనుము, పిచ్చియనుము. ఈయూరిలో నడుగుపెట్టినది మొదలుకొని నాకు గోలోకమున సంచరించుచున్నట్లున్నది. ఈయూరనువ్న రాళ్ళురప్పలు చెట్లు పుట్టలుగూడ ఆంధ్రులప్రాచీన వైభవమును గూర్చి మహోపన్యాసములిచ్చుచున్నవి.

పెద్దమ్మ — ఈయూరిలోపుట్టి, యీ యూరిలో పెరుగుచున్నాను. అరువదవపడి దాటి డెబ్బదవపడి వచ్చినది. ఇంతవరకు నాతో నొక్కరాయిగాని ఒక్కరప్పగాని మాటాడలేదే! నీకడ నేమి మాహాత్మ్యమున్నదో!

విజయాంబ — నీవు శ్రీశైలమెప్పుడైనను పోయితివా?

పెద్దమ్మ — ఏదీ! మానాయన నన్ను శ్రీశైలయాత్రకు తీసికొని పోయెదననుచుండగనే మాయయుద్ధమువచ్చి నాయనను పొట్టను బెట్టుకున్నది! (అని కనుల నీరొత్తుకొనును)

విజయాంబ — పాపము! ఏకపుత్రమరణముకంటె కడుపుశోకమున కవధియేమున్నది? కాని ఒక్కందులకు నీవు సంతోషింపవలెను. ఆంధ్రసామ్రాజ్యసంరక్షణార్థమయి నీ కుమారుడు వీరశయనము నందినాడు. చక్రవర్తియుప్పుదిని పెరిగినందుల కాతని ఋణము తీర్చుకొన్నాడు.

పెద్దమ్మ — అలాగుననే సరిపెట్టుకొనుచున్నాను. తండ్రీ! ఎన్నిచెప్పినను కడుపుతీపిగదా! నాయనా! ఆలస్యమగుచున్నది. త్వరపడుము.

విజయాంబ — అవ్వా! నీ యింటిలో నున్నది మూడుపూటలేయైనను మూడుజన్మములనుండి నీతో బంధుత్వమేర్పడినట్లుగ మీయిల్లు వదలుటకు బుద్ధిపుట్టుటలేదు.

పెద్దమ్మ — నాయనా! ఈ మూడుపూటలయినను నీవు సరిగా భుజించిన

దేదీ? మొన్న నుసవాసమే గదా. ఇక నిన్నను ఈ ది
నైనను భోజనము సనిగానున్నదో లేదో! పూర్వోత్తరపు
గాని ఇప్పటి వడుచుహారు వండగలిగిన వంటకము లెవ్వియ
వండలేను. 'పలా'వని 'కుర్మా'యని 'కైమా'యని
రకముల పిండివంటలటగాదా!

విజయాంబ — అవ్వా! ఆకూళ్లన్నిటికంటెను నీచేతిప్రసాద మెంతో
లేదా! నిజముచెప్పిన నమ్మవుగాని మాఅమ్మ స్వర్గమునుం
వచ్చి వండిపెట్టుచున్నట్లున్నది. అందుచేతనే నిన్ను వదల
నున్నాను.

పెద్దమ్మ — ఇదిగో! ఎవ్వరినైనను చక్కనిచుక్కనుచూచి పెం
కొనుము. వండినటి వండకుండ దినమునకొక పిం
చొప్పున వండిపెట్టగలదు.

విజయాంబ — అవ్వా! నీమాటలు పిండివంటకంటెను రుచిగ నుం

పెద్దమ్మ — నాయనా! ఇక నాలస్యము చేయకుము. రేపుదయవ
మహేంద్రవరము నుండి వచ్చిన పనసకాయ కొట్టించి వ
ననుకొంటిని. తీవు తినకుండగనే పోవలసి వచ్చుచున్నది?

విజయాంబ — అవ్వా! ఈ రూకలు నీవుతీసికో.

పెద్దమ్మ — సరి! సరి! ఎంత మాటలాడితివి?

విజయాంబ — తక్కువ యిచ్చితినా?

పెద్దమ్మ — నీ వొకటి మా నాయన యొకటి కాదుగదా!
నేదియు తీసికొనదలచుకొనలేదు. నాకు మనసులో నొ
కొకటి కాదు నాయనా!

విజయాంబ — పెద్దదానవు గదా! ఇంటికి వచ్చినవారికందరకు నీ
నన్నదానము చేసినచో నిక నెగ్గితివే!

పెద్దమ్మ — వేముని రాజ్యములో క్షామము లేదు నాయనా! కర్పూర భోగములు గాదెలో మూలుగుచున్నవి. తినువారులేక నేను దేవులాడుచున్నాను.

విజయాంబ — అదిగాదు అవ్వా!...

పెద్దమ్మ — ఇక నీవు మారు మాటాడినచో నన్నుదంపుకొని తినినట్లే. ఇదిగో ఈ ముంతమామిడిపప్పును కంచుకములో నుంచుకొనుము.

విజయాంబ — అవ్వా! చలిపందిరివలె నున్న ఈ వేముని రాజ్యమునుండి నన్ను సాగనంపుచున్నావు గదా. ఇతరసీమలు చూచి వచ్చిన పిమ్మట నాకీకొండవీటిసీమ నందనవనమువలె నున్నది. ఇచ్చట ముక్కరకు ముత్యములేనియాడుది—పొగాకు పచ్చలు లేని మగవాడు కానరాడుకదా! ఏమి యీ దేశ సౌభాగ్యము! ఇప్పుడే యిట్లున్నచో కాకతీయుల కాలములో నెట్లుండెడిదో!

పెద్దమ్మ — తరువాత వర్ణింతువుగానిలే. నాకుమాత్రము నిన్ను విడువవలెనని యున్నదనుకొంటివా? నాదురదృష్టము! నీదురదృష్టము! ఏమి చేయను? కొండవీటిసీమకు రాచకొండసీమకు యుద్ధము వచ్చిపడినది.

విజయాంబ — సరేకానిమ్ము. బ్రతికియున్నచో పునర్దర్శనము. (పరిక్రమించి) ఎక్కడికి పోవలెనో ఏమి చేయవలెనో నాకే తెలియకుండ నున్నది. కొండంత యాశతో నీ కొండవీటి సీమలో నడుగు పెట్టిన నాకు తుదకిట్టిగతి సంభవించినదికదా!

చెలువప్రసిద్ధులై నెగడు సీమల కెంపును నొంచు కొండవీటిలో
కలయికలేని యీ తెనుగుగడ్డను బుట్టిన దోషవహ్ని నా
తలపయి నిల్పి వేల్పదవు దారుణమే కద! దాసుగా పై
చలువలు క్రుమ్మరింపుమిక చంద్రకలాధర! మల్లికార్జునా!

[నిష్క్రమించును]

రెండవ రంగము

[ప్రవేశము: కృష్ణాతీరమున పాడుబాటయయి బలిష్ఠులగు నలువురు యోధు
పోరాడుచు అనపోతారెడ్డి]

ప్రథముడు — హొడు, ఈదెబ్బతోసరి, అయ్యకు వగర్పారంభమగు

ద్వితీయుడు — ఏమి వగర్పు. ఇప్పటి కార్యవరసు బట్టిచూచ్చు కొని
మనము బుద్ధిపూర్వకముగ మహామాంతో యుద్ధము దెచ్చి
కొంటిమి. ఈతనిని బ్రదికియుండగ బట్టుకొనుట బ్రహ్మతర

తృతీయుడు — ఛీ: చండాలుడా! తల్లికడుపు చెడబుట్టి పిరికి మాట
చున్నావు !

తురీయుడు — అబ్బ! అబ్బ! ఎంత దెబ్బరా—జబ్బనరికినాడు. హా
కులదీపకా! నిన్ను దొంగపోటున హత్యగావింప వచ్చినందు
తగినశాస్తి జరిగినది.

ప్రథముడు — ఛీ మూర్ఖుడా! గట్టిగానరవబోక. రహస్యము భంగ
నని యెరుగవా ?

తురీయుడు — తేలుగుట్టి చచ్చినంత బాధ పడుచున్నాను. నీ కేమి
నింక బ్రదుకను. ఇదేదో ఒంటిపూస తేలుకావలెను. రెడ్డివీరా
నన్ను క్షమింపుము.

ప్రథముడు — అరే! వీ డెక్కడ దాపురించినాడురా! ఛీ, పిశాచమా
(అని తురీయుని తల నరుకును)

అనపోత — (తనలో) వారిలో వారికి పోరాట మారంభమగుటచే
వరకు ప్రాణము నిలుపుకొనుచు వచ్చుచున్నాను, గాని తే
నీ వరకే నాపని సరికావలసినది. (ప్రకా)—ఓరీ దేశద్రోహు
ఈ దెబ్బతో మీపని సరి.

ప్రథముడు — అబ్బో! ఈసొరకాయకోతల కేమి లే

ద్వితీయుడు — అదిగో! దూరమున నేదో కాగడా కాన్పించును. మినుకు మినుకుమనుచున్నది.

తృతీయుడు — కాగడా కాదు; కొరవిదయ్యము.

ప్రథముడు — కొరవిదయ్యముకాదు, మిణుగురుపురుగులు.

ద్వితీయుడు — మిణుగురుపురుగులు కావు. మనిషి నడచిన చప్పుడు వినబడుట లేదా ?

ప్రథముడు — నీ గుండెదడ నీకట్లు వినబడుచున్నది. కొట్టు ఈ దెబ్బతో నయ్యావని సరి.

ద్వితీయుడు — అబ్బ! ఎంత దెబ్బ తీసినాడురా! యువరాజా! యువరాజా!

ప్రథముడు — అరవబోక! అరవబోక!

(తెరలో)

ఓరోరీ! దేశద్రోహులారా!

నిజతేజంబున నాంధ్రరాజ్యరమకున్ నీరాజనం బిచ్చుచున్
విజయారామవసంతుడై వెలుగు నీ వీరాగ్రణిన్ జంపి ఘో
ర్ప్రజకెల్లన్ దరలేని యాపదల గూర్పన్ జూతురే దుర్జనుల్ ?
స్వజనద్రోహమె యాంధ్రదేశజుల కాచారంబె? చాలింపుడీ.

తృతీయుడు — (ప్రథమునితో) ఏమి గతి ?

ప్రథముడు — ముందుగ ఈ కుంటికోడు నూడగొట్టవలెను గదా!

(అని క్రిందపడి పొరలుచున్న ద్వితీయుని నరకును. ఇంతలో కరవాలము చేతగొని పురుషవేషమున జయాంబ ప్రవేశించును.)

విజయాంబ — (తనలో) ఆకారము చూచినను వేషము చూచినను ఈతడు యువరాజుగ గన వచ్చుచున్నాడు. వీ రిరువురును ద్రోహులు.

(అని ఖడ్గము ఝళిపించుచు వనిగమునిపైకి బోవును. అతడు పరుగెత్తు విజయాంబ యాతని వెంటాడించును.)

అనపోత — (ద్విగుణితోత్సాహముతో తృతీయునితో యుద్ధము నాతడు పలాయితుడగును.) ఈ యపురూపబాంధవు డెవ్వడ ప్రాణదాన మొసర్చినాడు. ప్రాణాధిక మగు పరువు ని నాడు. కాని ఈ ద్రోహిని వెన్నంటి పట్టుకొనుటకు త లేకుండ నున్నది.

(ఇంతలో విజయాంబ తిరిగి ప్రవేశించున)

విజయాంబ — ఆ గుప్తచరులతో నొకనినైన సజీవునిగ బట్టుకొన చూచితిని. గాని సాధ్యము గాకపోయినది.

అనపోత — అయ్యయ్యో, మీచేత నున్న కరదీపిక యేమైన రెవ్వరో యించుక పరిశీలింపవలె ననుకొంటినే.

విజయాంబ — రణకర్కశులగు ఇరువురి తలలు నరకుసంరంభ దీపిక నిలుచునా? ఇంకనిచ్చట నేమాత్రము కాలవిలంబన నను ప్రమాదకరము కావచ్చును. మనము శీఘ్రముగ న చేరుకొనవలయును. అది ప్రప్రథమ కర్తవ్యము. త మంతయు మీకు కొట్టిన పిండియేకావున నించుక దారి

(ఇరువురును కొన్నియడుగులు పరిక్రమింతురు.)

విజయాంబ — మహాపురుషా! ఎంతప్రమాదము తప్పినది! ఎ దము తప్పినది!

అనపోత — ప్రమాదమున కేమున్నది? ఒక్కజీవి హా మాత్రమున సూర్యచంద్రులు గతులు తప్పరు. బ్రహ్మాం క్రిందులు కాదు. ప్రళయము వచ్చి పడదు.

విజయాంబ — సామాన్యజీవుల విషయములో మీరుచెప్పినది :

కాని మీవంటి కారణ జన్ముల కాపద వాటిల్లినచో నది దేశమున కెల్ల నుపద్రవకరము కాదా?

అనఘోత — అతిశయోక్తి నాదరించుట సజ్జనలక్షణము కాదే?

విజయాంబ — ఇందతిశయోక్తి యెంతమాత్రమును లేదని మీచేతనే ఒప్పింతును. ఇంచుక తాళుడు. సనాతనధర్మ మనిన మీకుగిట్టదా?

అనఘోత — ఎంతమాట సెలవిచ్చితిరి. నాకది ప్రాణాధికము గాదా?

కలధౌత శిఖరంబు తలదన్ని యుదయించు
మిన్నేటితరగను చిన్నపుచ్చి,
నందనోద్యానంబు క్రిందుమీ దనుపించు
శాశ్వతవనములు చాల దన్ని,
వెలలేని గనులచే నలకాధిపతి నేలు
హిమవన్నగశ్రేణి నీసడించి,
కామధేనుగణంబు కన్నుసన్నలఁ గెల్చు
గంగిగోవుల మంద భంగపరచి,
విశ్వకల్యాణనిలయమై వెలయుచుండు
పరమమాహాత్మ్యసౌందర్య భాగ్యకలిత
యల సనాతనధర్మంబు తల ధరించి
పూజ సలుపని భారతపుత్రు డున్నె?

విజయాంబ — ఎంత చక్కఁగ వచియించితిరి! మీరు చెప్పినట్లుగ భూలోకస్వర్గమని ఖండాంతరములందు ఖ్యాతిగాంచిన భరతఖండ మునందలి ప్రకృతిసంపద నంతను తులదూచినను యీ సనాతన ధర్మముతో సాటిరాదు సుడీ.

అనఘోత — ప్రకృతిసంపద శాశ్వతమా? భూగర్భపరిణామమును బుర స్కరించుకొని యీదేశమునను్న నదులును, పర్వతములును గూడ మాయమై భరతఖండమంతయు నొకపెద్ద యెడారియైన గావచ్చును. కాని ప్రాచీన ఋషులు ప్రపంచమునకనుగ్రహించిన సనాతనధర్మము మాత్రము విరుగని తరుగని పెన్నిధానము.

విజయాంబ — ఆర్యా! సత్యము వచియించితిరి. రెడ్డికులతిలకులు పోషకులని వినుటయే కాని కవులని వినలేదు. మీ పద్మనామా త్మ్యమున సనాతనధర్మము కన్నులకు గట్టినట్లున్నది. ఓ సనా ధర్మదేవతా!

వేదపురాణ శాస్త్రమయ వేదిక నీదగు పుట్టినిల్లు; త్యా
గాది సమస్త సద్గుణ నికాయ సమగ్రులు తోడబుట్టువుల్;
ఖేదములేని సత్యమయపీఠము కొల్వొనరించు గద్దె; మో
క్షోదయ రాగరంజిత సముజ్జ్వలలోచన! నీకు మ్రొక్కెదన్.

ఆర్యా! అట్టి సనాతన ధర్మమునకు దారుణమైన గ్లాని సిద్ధి నున్నది గదా!

అనపోత — అవును. నూతనముగ సత్యమును సందర్శించిన యు హముచే సంద్రేకించి కొన్నిజాతులు ఈ సనాతన ధర్మమును మూలముగ నాశనము జేయవలెనని చూచుచున్నవి.

విజయాంబ — ఇంతవరకు మన యాంధ్రదేశములోనైన సనాతన ధ మునకు తలదాచుకొనుటకు తావు దొరికెడిది.

అనపోత — ఇప్పుడా యవకాశముకూడ లేకుండ బోవుచున్నదిగ అంతఃకలహములచే నాంధ్రదేశము శమంతపంచకము నున్నది.

విజయాంబ — అట్టిచో నీయంతఃకలహము లన్నిటినిఅడచివైచి యా సామ్రాజ్యమునుస్థాపించి సనాతనధర్మమునకు కల్యాణమంటప నిర్మింపగల మీవంటి వీరపురుషుల జీవితములు దేశమునకె యమూల్యములో వేరుగ వివరింపవలయునా ?

అనపోత — ఆంధ్రులకు సామ్రాజ్యభాగ్యమా ? అది కలలోని వార్త

విజయాంబ — అటు లనకుడు. ఆంధ్రమాత యిప్పుడు నెలలు నిం చూలాలివలె నున్నది. నేడో రేపో సామ్రాజ్యోదయము

తప్పదు. ఈ చూలాలిని సంరక్షించుకొనవలసిన భారము మీ వంటి శూరాగ్రేసరులపై నున్నదిగదా!

అనపోతా — (తనలో) ఈతని స్వరములో స్త్రీజనోచితమగు లాలిత్యము గనవచ్చుచున్నదే! చిత్రముగనే యున్నది (ప్రకాశముగ) మిత్రమా! నేటి ఈ యుపద్రవమును నేను దాటుటవలన దేశమున కెట్టి యుపకృతి జరిగినను జరగకున్ననుమీవంటి యపురూపవ్యక్తుల మైత్రి లభించుటవలన నా జీవితకుసుమమున కొక నూతన సౌరభము సిద్ధించినది.

విజయాంబ — ఆర్యా! నేననవలసిన మాటను మీ రనుచున్నారు.

అనపోతా — కాదు, కాదు.

చీకటిఁ జీల్చి నాహృదయసీమను జొచ్చి గలంచి యూడు ద
వ్యాకృతి, మానవాభ్యుదయబంధుర గానరసాన్వితంబుగాఁ
బైకొను గాత్రమాధురి, యపారవిలాసము జిల్కు పల్కులన్
లోకము లేలఁజాలు నతిలోకమహత్త్వము జాటి చెప్పెడిన్.

నాకీదినమున నెన్నియోజన్మములకలసిమెలసి తిరిగిన ప్రాణమిత్రుని — వియోగానంతరము — మరలఁ గలసికొనినట్లున్నది గాని క్రొత్తవ్యక్తినిఁ గలసికొనినట్లు లేదు.

విజయాంబ — (తనలో) హృదయమా! అప్పుడే పొంగిపోకుము. ముందున్నది మునుళ్ళపండగ. (ప్రకాశముగ) అంధ్రజాతీయాభ్యుదయమున కాశాంకురములై రెడ్డిరాజ్య స్థాపనకు వంశాంకురములయిన మీవంటి వారు మావంటి నిరుపేదల సహవాసము నింతగఁ గొనియాడవచ్చునా? అతిశయోక్తి నాదరించుట సజ్జనలక్షణము కాదే?

అనపోతా — (తనలో) అహా! ఏమి యీ గళమాధుర్యము.

చల్లని నారికేళ ఫలసారములై యలరారు నీరముల్
మల్లెలతో వసించి యసమానఫరిమళయుక్తమాధురిన్

జల్లినరితి నీ స్వనము సౌఖ్యము గూర్చెను పల్కు పల్కునన్
తెల్లము నేడు మాదు కులదేవత లిట్లు ప్రతిధ్వనించెడిన్.

(ప్రకాశముగ) మిత్రమా. నీవాక్యరచనాపాటవము నన్నెచటికి
దీసి కొని పోవుచున్నది.

ఆకాశవీధిలో నాటలాడుచు నున్న
తారకౌన్నత్యంబు దచ్చి తెచ్చి,
రజతాద్రిశిఖరిపై రాజ్యమేలుచునుండు
నీహారధావళ్య మాహరించి
ఊర్మిమాలికలలో నుయ్యాల లూగెడు
నెలచేటిచలువతో చెలిమి నెరపి
పుష్పసంతతులతో పొరలి పొంగి చరించు
నవవసంతంబుతో నవరమాడి

ప్రౌఢగుణముల నొప్పు నీ వాక్యరచన
మస్మదీయ మనోవీధి నవతరించి
జ్ఞప్తి కొదవించు నెన్నియో జన్మములను
వర్తనము నొందు సౌహార్ద వైభవంబు.

నీ స్వరూపమును సరిగా గ్రహించుటకు వీలు లేకుంత నీ కటికి చీ
యడ్డు వచ్చుచున్నది గదా!

విజయాంబ — ఒక్క మీకు నాకు ననవేల? ఆంధ్రజాతి కంతకును ఁ
యడ్డువచ్చుచున్నదిగదా!

[ఇంతలో కొందరు భటులు కరదీపికలతో ప్రవేశించి యనపోతా రెడ్డి పాదముల
[వ్రాలుదురు]

ప్రథముడు — మహాప్రభూ! ఇంతయాలస్యము చేసితిరేమి? మిమ
జూచువరకును మా డెందిలో జీవుడు లేడు.

ద్వితీయుడు — అమాత్యశేఖరులు మీకయి పడుచున్న యారాటమున
మేర లేదు.

తృతీయుడు — అందరిని అన్ని దిక్కులకు బంపినారు. మా యదృ
వశమున మేము మిమ్ము కనుగొనగలిగితిమి.

అనపోతా — నా యదృష్టవశమునను ఈయాపద్బాంధవుని సాహాయ్యము కతమునను నేను మిమ్ము మరల చూడగల్గితిని. అయ్యయ్యో! నానిమిత్తమయి మహామంత్రులెంత శ్రమపడవలసి వచ్చినది! ఇదిగో హట్టము సమీపించితిమి.

ప్రథముడు — తమ గుర్రమేమయినది?

అనపోతా — అన్నియు సావకాశముగ జెప్పెదనుకాదా! అశ్వారూఢులయి యావచ్చుచున్నది యమాత్యశేఖరులు గారా? (తనలో) భగవానుడా! ఏమిగతి? ఈయ పద్బాంధవునిగూర్చి వా రింగీకరింప రేమో?

విజయాంబ — (తనలో) తిరిగి తిరిగి మరల మొసలినోటిలోనికే వచ్చి పడితినే! ఏమిగతి? ఈతని నిప్పుడెట్లయిన తప్పించుకొనవలెను— (ప్రకా) మహాపురుషా! నాకు సెలవు దయచేయుడు. మరల రేపుదయమున తమదర్శనమునకు వచ్చెదను.

అనపోతా — ఇంతవరకు నాకాశపురాణములతో కాలక్షేపమయినది గాని యవ్యాజమిత్రులగు మీ పూర్వోత్తరముల నయిన నెరిసికొనజాలక పోయితిని.

విజయాంబ — క్షణభంగురములగు తనువులనుగూర్చి యెంత తెలిసికొన్ననేమి ప్రయోజనము? మనమిప్పుడనశ్వర మగు నాత్మసంబంధ మేర్పరచుకొంటిమి చాలదా?

అనపోతా — వేదాంత వాక్యములతో విందుచేయుటకు నేను సమర్థుడను గాను. మీరు నా యందు దయయుంచి కొన్ని దినములయిన నా యాతిథ్య మంగీకరింప వలయును.

విజయాంబ — అంతకంటెనా? కాని ప్రకృత మీయూర మా పినతల్లి కూతురుండుటచే నామెకు ప్రాణముమీదకు వచ్చినదనువార్త వచ్చి

బయలుదేరితిని. అందుచే నా మనస్సు పసస్సులో లేదు పోనిండు.

అనపోతా — మీ పినతల్లి కూతురా? ఎవరామె?

విజయాంబ — అన్నియు రేపు సావకాశముగ నాయంతట నేనే మీకు మనవి చేసికొందును — ప్రకృతము నాకు సెలవు చేయుడు.

అనపోతా — మీకంత యాత్రతగ నున్నపుడు నేను నిలుపరాదు. కృతజ్ఞుడను.

(విజయాంబ నిష్క్రమించుచుండగ రామాప్రెగ్గడ ప్రవేశించును)

రామాప్రెగ్గ — (విజయాంబవంక నిదానించి చూచుచు) కుమారా! క్రొత్త వ్యక్తి?

అనపోతా — (వినిపించుకొనక తదేకదృష్టితో విజయాంబ నీక్షి ఆత్మగతమున) ఇంతవరకు చీకటి యైపోయినదిగాని ఇ దీపసమీపమున నీ వ్యక్తిని సందర్శింపగనే విద్యుల్లత మె యినది. ఏమి యీ మనోవికారములు,

చకితము లైన భావములు సంచలనంబును నొందు ఆత్మయున్
వికలము లైన చేష్టలును వెక్కసమై యెదురీదు రాగమున్
దిక్కమకపెట్టు కోరికలు తెగించుకపోవగ నీనిబంధమున్
సకియలపట్ల పూరుషుల సంభ్రమమున్ దలపించె నిత్తఱిన్.

ఛీ! ఛీ! ఈ తుచ్ఛస్వభావములను నిర్మూలింపవలెను.

రామాప్రెగ్గ — కుమారా! ఎవరీ క్రొత్త వ్యక్తి?

అనపోతా — (ఉలికిపడి) ఓహో అమాత్యశేఖరులా! నమస్కారః మీమాట పెడచెవిని బెట్టినందులకు తగిన శాస్తి యు అంతయు సావకాశముగ మనవి చేసెదను.

రామా(పె — అటులే కానిమ్ము. కాని ఎవరీ క్రొత్త వ్యక్తి ?

అనపోతా — ప్రకృతము నాకు ప్రాణదాన మొనర్చిన మహోపకారి యని మాత్రము చెప్పవలసియున్నది. అంతకంటె నేనును చెప్పజాలను.

రామా(పె — అలాగుననా? పాపము! నీవు చాల బడలి యున్నట్లు కనఁబడుచున్నావు. అలయిక తీర్చుకొనిన వెనుక సావకాశముగ ముచ్చటించుకొందము.

అనపోతా — అమరేశ్వరుడు మాపాల నున్నాడు. లేకున్న యీ సరికి నే నేలోకమున నుండవలసినదో? రండు మనవి చేసెదను.

(అందరును నిష్క్రమింతురు)

మూడవ రంగము

[ప్రవేశము : ధరణికోటలో ననపోతారెడ్డి యభ్యంతర మందిరము.
ప్రవేశము : సుఖాసీనులయి, రామాప్రెగ్గడ, అనపోతారెడ్డి.]

రామా(పె — ఈ క్రొత్తవ్యక్తిని గూర్చి నాకంతయు ననుమానముగనే యున్నది. తుదకు స్త్రీవ్యక్తియో పురుషవ్యక్తియో నిర్ణయించుట కూడ కష్టసాధ్యముగ నున్నది.

అనపోతా — సాంద్రమగు ననురాగమునకు తోడిసీడయై అనుమానము సంచరించుచుండును. మా వంశముపై నున్న వాత్సల్యముచే మీకిన్ని యనుమానము లుదయించుచున్నవి.

రామా(పె — నాయనుభవములో నేనెన్ని చూచినానుగాను? మొట్టమొదట మనకు విశ్వాస ముదయింప జేయుటకై ఏదో స్వల్పమైన యుపకృతి చేసి మనమెప్పును గడించి మనరహస్యములన్నియు గనిపెట్టి శత్రుకార్యమును సాధించువారు లేరా ?

అనపోతా — ఉండవచ్చును. కాని ఈతడు మనకు చేసిన య
స్వల్పమయిన దందురా? అదిగాక ఈ వ్యక్తి ముఖము
గానే ఈతని కట్టికొటిల్యము అసాధ్యమని తోచుచున్నది.
యమునకు గవాక్షమువలెనున్న యాకన్నులలోనుండి అంత
నందలి పవిత్రత ప్రత్యక్షమగుచుండుట లేదా?

రామాప్రె — నేనెక్కుడుచనవు తీసుకొనుచున్నందులకు మన్ని
యును. ఆచూపులలో నొకవిధమయిన బెదరున్నది. అ
నొకవిధమయిన యొయ్యారమున్నది. ఈవ్యక్తి అచ్చము
నవ్వునట్లునవ్వును. నన్నడిగినచో నాతనిలో నంతయు
స్త్రీత్వము మిమ్ము గాఢముగ నాకర్షించుచున్నదేమో య
సంశయము.

అనపోతా — (తనలో) కాదని నేను చెప్పజాలను. (ప్రకాశ
హారిహారీ! పురుషులను పురుషులు వలచుట ప్రకృతివిరుద్ధమ
పోనిండు, వాదము నిమిత్తము మీరు చెప్పినదే సత్యమని
కొన్నను అతనికి ఈదినమున మనము చేయుబోవుచున్న
షేకమెద్దయునులేదుకదా. తుదకింతవరకు నాతనిని కోటలో
పెట్టనీయనైనను లేదు.

రామాప్రె — అతడీనగరమున నుండుటయే నాకు సమ్మతము గా

అనపోతా — మనకు బ్రాహ్మణదాన మొనర్చిన పరమోపకారికి ప్రత్యు
నగరము వెడలనడిపించుటా?

రామాప్రె — రాజకీయములలో అనుమానమే ప్రమాణము?

అనపోతా — అనుమానమున కేదైననాధారముండవలదా?

రామాప్రె — తీర నేదైన నపకృతి జరిగినచో చేయదగిన ప్ర
ముండకపోవచ్చును.

అనపోతా — ఈ తీరున ననుమానింప గడగినచో మనయొక్క మిత్రు నయిన గణింపలేము. నన్నుమీరు మిమ్ములను నేను అనుమానించుకొనుచు కూర్చుండవలసి వచ్చును.

రామాప్రె — నా యనుమానము అంత హాస్యాస్పదముగ నున్నదందువా!

అనపోతా — ఈ మాత్రము సాహసమునకు నాకనుజ్ఞ నిందు. ఇంత మాత్రముగ నింకిపోవునదిలేదు. అతడు మననగరమున నడుగు పెట్టినది మొదలీ నగరమున కొక నూతన వికాసము వచ్చినట్లుగ దోచుచున్నది.

రామాప్రె — నీ యిష్టప్రకారమే కానిమ్ము. కాని కడుజాగరూకతతో మాత్రము మెలగవలయును సుమా! మీయింట నేదేని యొకటి పుట్టినచో అది నాతలనే నిలచును.

[ప్రవేశము ద్వారపాలకుడు]

ద్వారపాల — దేవా! మాదాసీని యొద్దనుండి యభ్యంతర సందేశహారి వచ్చి వాకిట నిలువబడియున్నాడు.

అనపోతా — మహామాత్యులిచ్చటనే యున్నారు, రమ్మని చెప్పుము.

ద్వారపాల — మహాప్రసాదము.

(నిష్క్రమించును)

అనపోతా — ఇప్పుడిక నభ్యంతర సందేశమెందులకో!

రామాప్రె — ఇది యంతయు నొక నాటకము. నీకు తరువాత చెప్పెదను లెమ్ము.

[సందేశహారి ప్రవేశించును.]

రామాప్రె — ఓయీ! నీవా యాసమున నాసీనుడవుకమ్ము.

సందేశ — చిత్తము. (అని యాసనమును చేతితో స్పృశించి నిలువబడియేయుండి) దేవా! శ్రీమన్మహామండలేశ్వర. రేచర్లగోత్ర

చింతామణి, జగనొబ్బగండ, రాయగండభేరుండ, ం యమ
విమోచక, కాకతీయ రాజ్యస్థాపనాచార్య సోమకులపరశురామ
జగత్ప్రసిద్ధ బిరుద నామధేయ ప్రశస్తిసహితులయిన శ్రీసింగ
నాయని యువపోతనాయనింగారు సెలవిచ్చిన యభ్యంతర సం
మును సావధానచిత్తులరై యవధరింప ప్రార్థితులు.

రామాప్రె — ఓయీ! యువరాజులుంగా రవహితచిత్తులై యున్నా
నీ తెచ్చిన సందేశమును సాకల్యముగ విశదీకరింపుము.

సందేశ — "ఆంధ్రక్షితిమాండలేశ్వరులమగు మాయాజ్ఞను ధిక్క
రించి మాకోపాగ్నికింధనములు గాకుడు. సోమకులపరశురా
మగు మాయాగ్రహమునకు గురియైన జల్లిపల్లిలో రాజవంశవ
కెట్టిగతిపటినదో మీరెరుగనిదికాదు. శ్రీసింగమనాయనిం
వధలో మీరుగూడ కొంతచేయిచేసుకొన్నట్లుగ నిటీవల మ
తెలియవచ్చుచున్నది. దానికపరాధముగ మీరు ధరణికోట
మాకర్పించినచో మీనేరము క్షంతవ్యమగును. ఎప్పటియ
సార్వభౌమునికి గట్టవలసిన కప్పమును గట్టుట కంగీకరించిన
ఆనెగొందెనాయకుడగు హరిహరరాయలను జయించి కప్ప
గ్రహించు నధికారము మీ కొసంగబడును."

దేవా! నా తెచ్చిన సందేశమును నేను వినిపించినాడను.

రామాప్రె — ఓయీ! ఇప్పుడునీసందేశములో రెండు నూతనాంశమ
గోచరించుచున్నవి. అందు మొదటిది-సింగమనాయని వధ
మాకుగూడ సంబంధము కల్పించుట. ఇది యభూతకల్పన
ధరణికోటపై దండయాత్రకు సక్రమమయిన హేతువు లభిం
పోవుటచే లోకమును వంచించుటకు ఎత్తినయెత్తు. ఇట్టి నీల
నిందలు మోపుటవలన ప్రయోజన ముండదని నిష్కర్ష
చెప్పుము. ఇక రెండవయంశము-ఆనెగొందెను జయించి వా

సమర్పించినచో కప్పము గైకొను నధికారము మాకనుగ్రహింతు రనుట. ఎంతయుదారస్వభావము! మా సేనలతో, మాశౌర్యముతో, మాధనవ్యయముతో నానెగొండె సీమను జయించి తమకు స్వాధీన పర్చునధికారమును మాకుగృపచేయుచున్నారా? తమ రానెగొండెను జయించి మావశము చేసినచో మేమే తమ కట్టి యధికారమును ప్రసాదించెదమని చెప్పుము. ఇట్టి శుష్కసందేశముల యంతరార్థము మేము గ్రహింపక పోలేదు. నీవు సెలవు గైకొనవచ్చును.

సందేశ — (అనపోత రెడ్డి మొగమువంక జూచును.)

అనపోతా — మహామాత్యులవారు మామనస్సును పూర్ణముగ విప్పి చెప్పినారు. ఇక మేము వేరుగ చెప్పవలసిన దెద్దియును లేదు.

సందే — దేవా! పనివినియెదను.

[నిష్క్రమించును]

రామాప్రె — అభ్యంతర సందేశముపేరు చెప్పి మనప్రయత్నములను దెలిసికొనవలెనని వారి యాశ.

అనపోతా — అవును. తెలియుచునే యున్నది; కాని మనజాగత్తలో మనమున్నాము గదా! దానికేమిగాని సోమకులపరశురాములట వింటిరా ?

రామాప్రె — పది చప్పిడిపద్యములల్లి "కవిరాజకంఠీరవు"డని బిరుదు వహించుట యెంత అందముగ నుండునో పదిమంది భట్రాజులను వధించి సోమకులపరశురాములమను కొనుటయు అంతే యందముగ నుండును.

అనపోతా — రాయబందీవిమోచకులట!

రామాప్రె — ఆటంక మేమి? ఇతరులొనర్చిన పరాక్రమ కృత్యములను స్వకీయములుగ భావించుకొనుట కెంతటి సమబుద్ధి యుండ వలయును ?

అనపోతా — కాకతీయ రాజ్యస్థాపనాచార్యులట.

రామాప్రె — ఇంతకంటె శార్దూలము హరిణరాజ్యస్థాపనాచార దము వహించిన నుచితముగ నుండును.

అనపోతా — ఇంకను కాకతిసామ్రాజ్యస్థాపన మెక్కడ? తానుగ వలచివచ్చిన భాగ్యదేవత మనమనస్పర్ధలకు నిలకుంత నున్నది.

భారతమాతృగర్భమున బండిన రత్నము లాంధ్రలక్ష్మికిన్
గౌరవ కంఠహారముగ కానుక దెచ్చిన భాగ్యదేవతా!
జారితివేల సిగ్గుపడి? భావగతేటు తెనుంగుభూమితో
పోరు సలింతవట్టునకు; భావిగతిం దలపోయు నేటికిన్?

రామాప్రె — నీవు చెప్పినట్లున్నంతతోఁ బౌరుషము నాశ్రయింప పరితపింపవలసినదేకాని విచారించినచో లాభములేదు.

అదిగో! కాసెకోకలు బిగించుకొని యాంధ్రవీరులు యుద్ధస లయి నిలువబడి యున్నారు.

అనపోతా — (ఆసనమునుండి లేచి దృష్టి సారించి) ఆంధ్రదేశ పరాయణులగు నో మహావీరులారా!

హస్తిబృంహితముతో నమరేశ్వరుని పాద
ఘంటికానినదంబు గడలుకొనగ,
భేరీరవంబులో వీరగాథాపూర్ణ
ప్రాచీనభారతి ప్రతిరవింప,
జయపతాకములపై జాతీయవీరుల
నిర్నిద్రతేజంబు నృత్యమాడ,
కరవాలరుచులచే దరహాస కాంతితో
తులకించు జయలక్ష్మి పులకరింప

రక్తనాళంబు లుడుకెక్క రణవినోద
ఖేలనాసక్తి లీలమై క్రేళ్లువార
ధర్మసంస్థాపనార్థ మైభాస్వవాటి
నాంధ్రపుత్రులు తలసిమ కదుగుదత్యు.

[నిష్క్రమింతు]

తెలుగు వెలుగు

నాలుగవ అంకము

మొదటి రంగము

[రంగము : ధరణికోటకు సమీపమున నున్న విశాలమగు బయలు. యుద్ధభూమి.
ప్రవేశము: రెడ్డిపక్షమునకు చెందిన ఇరువురు కమ్మవీరులు.]

మొ.వీరుడు — నిన్నచూచిన ద్వంద్వయుద్ధమునకు సరివచ్చు ద్వంద్వ యుద్ధమును ఇదివరలో చూడలేదు. ఇకముందు చూడబోము.

రెం.వీరుడు — నీవు సూక్ష్మముగ కనిపెట్టుచుంటివి గదా!— ఇరువురిలో నెవ్వరధికుడందువు ?

మొ.వీరుడు — చెప్పజాలము. ఇరువురకు నిరువురే—నిన్నటి యుద్ధమును పురస్కరించుకొని చూడగ నామట్టునకు నాకు మాదానీనిదే పై చేయి యనిపించినది.

రెం.వీరుడు — ఏమో ఎన్నిచెప్పినను యువరాజెక్కడ ? మాదానీ డెక్కడ ?

మొ.వీరుడు — యుద్ధకౌశల్యములో తారతమ్యమును నిరూపించునపుడు అభిమానమును పురస్కరించుకొని మాటాడరాదు—

రెం.వీరుడు — అంగీకరించితిని. ఒక్కటి చెప్పుము యువరాజు బాణము తీయుట - ఎక్కుపెట్టుట - గురిచూచుట - విడుచుట నీకేదైన గనుపించినదా. అన్నియు రెప్పపాటులో జరిగిపోయెడివి - ఆహా ఏమి లాఘవము ఏమి లక్ష్యశుద్ధి !

మొ.వీరుడు — కార్ముకవిద్యయందు యువరాజేఘనుడు. కాదనలేనుగాని ఖడ్గయుద్ధముమాట యేమిచెప్పితివి ? మాదానీడు ఖడ్గముద్రిప్పు

చుండగ నెక్కడనయినను మనిషి కనిపించినాడా ? దానికి సమాధానము చెప్పుము.

రెం.వీరుడు — ఖడ్గయుద్ధముకూడ నొకయుద్ధమేనా ? కౌశలము వలసి వచ్చినపుడు కార్ముకము నందే చూడవలెను.

మొ.వీరుడు — అదేమిమాట ? దేనిఘనత దానిది. నిన్నటి యు చూచినవెనుక నదివరలో మాదానీని పయినున్న యభిప్రా సారు గొంత మారినది సుమా !

రెం వీరుడు — మాదానీడు మాత్రము తక్కువవాడా? అఖండ శివభ అనవరత కవితాప్రియుడు. సంతత దాన నిరతుడు.

మొ.వీరుడు — ఎన్నిగుణములయినను అంగీకరింతువుగాని అతని కౌశలమును మాత్ర మంగీకరింపవు కాబోలును.

రెం.వీరుడు — అంగీకరింపనంటినా? ఎటు వచ్చినను ఇరువురను సరి వలసివచ్చినపుడు మాత్రము ——

మొ.వీరుడు — సరేకాని - ఈరెడ్లకును వెలమలకును నింత తీవ్రమ కక్ష యెందులకో? ఇరువురును కవిపండిత పోషకులేగదా ? వురును అవక్ర విక్రమాదిత్యులేగదా ?

రెం.వీరుడు — సమాధానము నీ మొదటి ప్రశ్నమునందేయున్నది. రెడ్లు - వారు వెలమలు నగుటయే ముఖ్యకారణము.

మొ.వీరుడు — హరిహరీ ! కులకక్షలే కారణ మందువా ?

రెం.వీరుడు — అధికారతృష్ణ అన్నిటికంటెను ముఖ్యకారణమనుకొను అదిగో. యువరాజును మంత్రిపుంగవుడును ఇటులేవచ్చుచున్నా మనమిక్కడ మసలినచో మర్యాద దక్కదు.

[ఒకవంకనుండి యీ యిరువురును నిష్క్రమింపగ ఇంకొకవంకనుండి యోధవే లతో అనపోతారెడ్డి రామాప్రెగ్గడయు ప్రవేశింతురు.]

అనపోతా — ఓ కులద్వేష రాక్షసీ! నీ వెన్నడు కూలిపోదువోకదా! నీవు జీవించియున్నంతదనుక నీదేశమున కభ్యుదయము రమ్మనిన నెక్కడినుండి వచ్చును?

రామాప్రె — కుమారా! (అర్ధోక్తితో భటుడు ప్రవేశించును)

భటుడు — దేవా! అంతయు మించిపోయినది. అంతయు మించిపోయినది.

రామాప్రె — ఏమిరా, ఏమి మించిపోయినది?

భటుడు — వెలమల ధాటికి తాళలేక మనవారు వెనుదిరుగుచున్నారు.

అనపోతా — ఆ. దానికి మందు నాదగ్గర నున్నది. మీ రోగము కుదిర్చెదను.

రామాప్రె — కుమారా! ఏమి చేసెదవు?

అనపోతా — వెనుదిరుగుచున్న మన యోధులను మనయోధుల చేతనే నరికించెదను. అప్పుడు అపజయము జయముగ మారును.

రామాప్రె — నీయుక్తికి మిగుల మెచ్చుకుంటిని. తక్షణమే యాపద్ధతి నవలంబింపుము.

అనపోతా — ఓ ఆంధ్రయోధుడా!

పారిపోయిన దానివ్మనంజిరి
వార్తి విలువుమ్మగ నాంధ్రుని వనసీమ
వృష్టి విడ జొచ్చుచున్నది తెనుగుతల్లి;
వల తెనుగు గాబైతు వోయీ కుమార!

13547

రామాప్రె —

తిప్పుది రెడ్డి రాజులుండిపకు పన్నము; కాలుపెట్టి నీ
పున్నదె పృథ్వ్యభూమిసయు; —నూర్జిత శౌర్యకలావిలాసినీ
సమ్మతిపూర్వమై భవము జారగ వెన్కడు గేల పెట్టెదో
యన్న! బరేందిరారమణియాదల విల్లువము భూషణంబవై.

అనసూయ —

చెందిరి — యోగమార్గమున జేరగరాని సువర్ణ భూములన్
బొందిని మాతృపీఠమున బుష్పముగా నిడి పూర్వయోధు, లో
మందమతీ ! యధోగతికి మాటికి దూకెదవేల? రక్తపుం
బిందువు తెల్ల చిందవలె వీరపథంబున నాంధ్రపుత్రకా !

(తెరపడు

రెండవ రంగము

(రంగము: ధరణికోట; కృష్ణానదీమధ్యమున నొకయేకాంత సైకతము,
ప్రవేశము: ఒంటిగ యోధపురుష వేషముతో విజయాంబ)

విజయాంబ — నిరాశాదగ్ధమగుచున్న నాహృదయమునకు ఈ కృష్ణా పవనములు నూతన చైతన్యమును ప్రసాదించుచున్నవిగ ఇక్కడనుండి నగరలక్ష్మి యెంత కన్నులపండువుగ గనవచ్చునదో !

ఇచ్చోట నాంధ్రుని హృదయకేదారంబు
ముక్కారుపంటల ముంచివోయె ;
ఇచ్చోట నాంధ్రుని హృదయ వేదికనిల్చి
ప్రాచీన శౌర్యంబు ప్రజ్వరించె ;
ఇచ్చోట నాంధ్రుని హృదయసౌధంబుపై
శిల్పకలాలక్ష్మి చిందులాడె ;
ఇచ్చోట నాంధ్రుని హృదయ విహారంబు
బౌద్ధయోగికి తపస్సిద్ధి గూర్చె ;
[illegible] ఖించి మేదినీరేణువులను
ఆంధ్రకీర్తివిరాజితమైన గీతి
నాలపించుచు నిచ్చోట కాలగర్భ
కీలితములైన గాథల మేలుకొలుపు.

ఆ దినములిక మరల రావు కాబోలును.

పోయెనె యాంధ్రదేశమున పూర్వము నన్ వెలుగొందు శిల్పవి
ద్యాయతబౌద్ధధామములు, ధర్మనిరూఢసభాంగణంబులున్,

సాహిత్యకలాప్రవీణసరసాంధ్రమహేంద్రుల త్యాగభోగ ల
క్ష్మీయుతవైభవంబులును జీర్ణములై యమరేశ్వరప్రభూ !

శ్రీ కృష్ణవేణీ !

ఏయే రాజ్యము లుల్లసిల్లినవొ నీయీ తీరదేశంబునం
దేయే వీరులు విక్రమక్రమముసై నీయాంధ్రభూమిప్రజన్
శ్రేయస్స్ఫార విహారహారులగుచున్ సేవించి పూజించిరో
ఆయాగాథల నాలపింపఁదవమ్మా సూక్తకంఠంబునన్.

(ప్రవేశము : తొందరతో పేదరాశి పెద్దమ్మ)

పే.పెద్దమ్మ — అమ్మా ! నీ విక్కడ నున్నావా, నీ కొరకు ఊరంతయు వెదుకుచుంటిని. ఇట్టి స్థితిలో నాదమరచి నిన్నొంటిగ విడిచి పెట్టిన నామందమతికి నన్ను నేను నిందించుకొను చుంటిని. ఇంతలో నీసంకేతస్థలము జ్ఞప్తికి వచ్చినది. నీవు నిరపాయవై గనవచ్చినచో కాకితమ్మకు మేకపిల్లను బలియిచ్చెదనని మ్రొక్కుకొంటిని.

జయాంబ — అవ్వా! అంతసులువుగ పోవుప్రాణమా యిది పుట్టీపుట్ట కుండగానే తలిదండ్రులను బలిపుచ్చుకొన్నదిగదా! "పాపీచిరాయు" వను నార్యోక్తి యొకటి మనకు బలవత్తరమైన యాలంబనముగ గనవచ్చుచున్నదిగదా !

పే.పెద్దమ్మ — అమ్మా ! అటులనకుము. నీవు పాదము పెట్టుటచే నీనేల పవిత్రమయినది. నీవు లేకున్నచో పగటిపూట చుక్కలు పొడవవా ? అనపోతారెడ్డిని వివాహమాడి యాంధ్రసామ్రాజ్య మునకు లక్ష్మివై నీవు సింహాసనముపయి గూరుచుండగ కనులు చల్లగ చూచు భాగ్యమెన్నడోయనిమాత్రమెదురుచూచుచున్నాను.

జయాంబ — అవ్వా ! ఎంత వెర్రిదానవు ! ఆతనిసన్నిధిని మరణింప గలిగినచో నాతనిని బరిణయమాడినంతటి ఫలము. అందులకు

గూడ నాయమాత్యశేఖరుడు నా కవకాశము దొరకనీయక
నున్నాడే ? కానిమ్ము. ఈ యుద్ధ మేదో తేలినవెనుక —

పే. పెద్దమ్మ — అబ్బబ్బ ! అవాచ్యములను నోటికి రానీయక !
యెంత బ్రతిమాలినను మానవుగదా ! నిక్షేపములాగున
పీటలపై గూర్చుండవలసిన యీ ఢున —

విజయాంబ — మొదటినుండియు నా చరిత్రమును దెలిసికొన్న
విల్లాసింపవు ఎటుచూచినను విషాదాంతముగు సూచనలే
శుభాంతమగు సూచనలు నా జీవిత నాటకమునకు లేవు

పే. పెద్దమ్మ — ఇరువదియేండ్లు నిండ లేదు. నాకంటె నెక్కువ
భవమున్నట్లు మాటాడుచున్నావు ఇక నే నేమి చెప్ప
పుట్టగనే తల్లిదండ్రులను గోలుపోయినవా రెందరుంది
ఆయువులో, ఐశ్వర్యములో, చదువులో, సౌభాగ్యములో వ
పరిపూర్ణమై భవ మనుభవించిన వా రెందరు లేరు ?

విజయాంబ — అది కా దవ్వా — నేల విడిచి సాము చేసెదనందు
నేను మాదాసీని కుమార్తెనని తెలిసిన వెనుక యువరాజు
కీర్తిగంటనైన జూచునందువా, ఈతనిమాట యెట్లున్నను
వేయికన్నులతో గనిపెట్టుచున్న యమాత్యశేఖరుడు తన
ములనైనను విడుచును గాని మా దాంపత్యమును రనుమతించ
ఆతని మాటకు వా రడుగుదాటరు కదా ! ఎటువచ్చినను ఇ
శ్శీ మహాపురుషుని సాంగత్యము లభించుటే మనకు పూర్వ
సుకృతఫలము. అంతటితో మనము సంతోషింపవలెను.
భవము చాలని కవి వలె ఈ సాంగత్యకావ్యమును కెట్లు
చెప్పవలెనో తెలియక కళవళపడుచున్నాను.

పే. పెద్దమ్మ — (తనలో) లేనిపోని యపోహలు కల్పించుకొనుట కీ
చెప్పి మరియొకరిని చెప్పవలెను. ఇక నీమెతో నెంత వాదించి

లాభము లేదు ఇంకొక ప్రసంగము తేవలెను. (ప్రకాశముగ) అమ్మా! ఈ దినము నీ ప్రియుని పరాక్రమమును నీవు వినలేదు కాబోలును. అతడు ప్రచండభాస్కరుడయి విజృంభించినాడట!

విజయాంబ — ప్రియుని పరాక్రమమునకు సంతసింపనా? తండ్రి పరాభవమునకు విచారింపనా? ఎవరు విజృంభించినను తుదకు జరుగుచున్న దాత్మహత్యయే గదా! ఆంధ్రు లొకరినొకరు వధించుకొనుచున్నారు. అది విని నేను సంతోషింపనా? ఎటు వచ్చినను అనారోగ్య నెపమున నేనీ యన్యోన్యవధను కనులార చూడకుండ తప్పించుకొంటిని.

పే.పెద్దమ్మ — అదుగో, నీ ప్రియు డిక్కడికే వచ్చుచున్నాడు. నేను పోయెదను. యుద్ధ విశేషము లాతనినోటనే వినగలవు.

[నిష్క్రమించును]

విజయాంబ — తల్లీ ధ్యానవాటికా?

పరాక్రమముగ నాంధ్రవీరులు యశోహేమాద్రి నిర్మించుచో
నేరంబున్ ప్రమదాశ్రుపూర్ణ నగుచున్ వీక్షించి తా కంటనే
శోకంబున్ వెలిగక్కు నాప్తులతో క్షోభించి యన్యోన్యహిం
సా కాలుష్య కళంకితం బయిన యీ సౌభాగ్యమున్ జూచెదే

[యుద్ధవేషముతో విచారగ్రస్తుడయి అనపోతారెడ్డి ప్రవేశించును]

అనపోతా — మిత్రమా! యాంధ్రున కిది కష్టకాలము. ఈ దినమున నాకన్నులతో నేను పదివేలమంది యాంధ్రవీరులపాటు చూచి వచ్చితిని — ఇప్పటికి మూడుసారులు తరిమి కొట్టినను ఇనుళ్ళ పుట్టవలె నెక్కడనుండియో శత్రుపక్షమున సైనికులు వచ్చి పడుచునే యున్నారు. రావణుని శీర్షములవలె నరికిన తలలే మరల మొలచుచున్నవేమో తెలియదు.

విజయాంబ — అయిన రే పుదయము మరల యుద్ధమున్నదనినమాట—

అనపోతా — ఏమి యుద్ధమో నాకు తెలియకుండ నున్నది ఈ దిన మున అపజయమును తప్పించుకొని యీపట్టణమును రక్షించుటకు తలప్రాణము తోకకు వచ్చినది! రెడ్డిరాజ్యభానుని కిది గ్రహణకాలము. నే నొక్కడనే చాలుదునని మహారాజుతో బీరములు పలికివచ్చితిని. కాని నా కీ పరివీరసేనాసముద్రము దుస్తరమగుచున్నది—ఆహా! మాదానీడు విక్రమాదిత్యుడయి విజృంభించుచున్నాడు. ఏమి చేయుటకును దోచకుండనున్నది —

విజయాంబ — అతిమానుషపరాక్రములగు మీకును క్లిష్ట పరిస్థితులు వచ్చినవే!

అనపోతా — ఇంతవరకు పదిపర్యాయములైనను మే మొకరినొకరు తల పడినాము. ఎప్పుడును అపజయ మను మాట యెరుగను. ఆతడు నాతో యుద్ధము చేయుటకు జంకువాడుగాని నే నాతనితో యుద్ధము చేయుట కెన్నడును జంకియెరుగను.

విజయాంబ — ఈ తడవ కూడ మూడుదినములనుండి యాతనిని ముప్పు తిప్పలు బెట్టుచున్నారు గదా —

అనపోతా — ముప్పుతిప్పల బెట్టుచున్నా మనుము; మాకు సంఖ్యాబలము చాలదు. పదివేల బలముతో నూకారెడ్డి కోరుకొండసీమకు బోయి నాడు. ఇరువదివేలతో మల్లారెడ్డి మోటుపల్లి కేగినాడు. కొంత బలము అద్దంకిలో నుంచకతప్పదుగదా! అదిగాక పదేపదే యుద్ధములతో మావీరులలసిపోయియున్నారు. ఇవన్నియు నీతో చెప్పుచున్నానని తెలిసినచో నమాత్యశేఖరుడు నన్ను బ్రదుక నీయడు.

విజయాంబ — నాథా...కాదు, కాదు. దండనాథాగ్రణీ! ఆపత్సమయమున మీ కుపకరింపని నా జన్మ మెందులకు — ఏమి చేయవచ్చునా యని యాలోచించుచున్నాను.

సహోతా — శరీరమునందో స్వాస్థ్యములేని నిన్ను సంక్షోభింపజేసి మరింత బాధించుచున్నాను. క్షమింపుము. నాతో చెలిమిచేయుటయే నీ వొనర్చిన మహాపరాధము. అందుల కీదండన మనుభవింపక తప్పదు.

జయాంబ — ఇట్టి ప్రశంసావాక్యములవలన ప్రయోజనమేమి ? ఏదైన నుపాయము నాలోచింపవలెను.

సహోతా — నా కే యుపాయమును పాలుపోకుండ నున్నది. కోరినను ఇప్పు డట్టి సాయము రానేరదు. దైవికముగ నేదైన తటస్థింపవలెను గాని నా పౌరుషమువలన ప్రయోజన మున్నట్లు తోచదు. నా బ్రతుకు "పిసపిసగంతను వేయేండ్లాయు" వని నట్లున్నది. నేనో సాహసించి యొక విషమసన్నివేశమున జిక్కుకొంటిని. [illegible] నావలనబడుట — ఈ తీరున నడచుచున్నది ...

జయాంబ — నేను నీ తోడుకొనుమనె యుద్ధమునకు వచ్చెదను.

సహోతా — అమ్మయ్యో ! వలదు. వలదు. నీ యారోగ్యము బొత్తుగ బాగుపడలేదు ...

జయాంబ — మహాశయా ! నారోగమునకు భయములేదు. రెడ్డిరాజ్య భాస్కరుని ప్రతిభచే నాటికి ధర్మధర్మములు పూర్ణముగ నడుగంటి పోవును. క్రొంగ్రొంగ వచ్చుచున్న విజాతీయ మహాసముద్ర మున నీ రాజ్యము చెదయలి కట్టవలె నున్నది. దీనినైన సం రక్షింపకపోయిన నీ, దేనినిమిత్తమో మన జన్మములు కాల్పనా ? ఇది మీకార్యములో మీ రెన్నడును భావింపవలదు. యావద్భారత దేశమునకును ప్రారంభమైనయుద్యమ మిది — ఇందులో నాహుతియగుట భాగ్య మెందఱికి పట్టును ?

సహోతా — (తనలో) యుద్ధమునకు పోవుచున్నాననిన మాటయేగాని

హృదయ మీతని కడనే నిల్చిపోవుచున్నది. ఈతడుకూడ యుద్ధమునకు వచ్చినచో ద్విగుణీకృతోత్సాహముతో విజృంభింప వచ్చును. (ప్రకా) నీవు కూడ మా తల్లికడుపున నేల జన్మింప వైతివి.

విజయాంబ — (తనలో) అట్లయినచో నాజన్మ మంతయు నిష్ఫలమే యగునుగదా (ప్రకాశముగ) నా ... నాయకాగ్రణీ! అమాట లన్నియు తరువాత నాడుకొనవచ్చును. మీరీ వేషమును విడిచి ఇంచుక విశ్రమింపుడు. పవల్లెల్లను శ్రమపడి బడలి యున్నారు. కర్తవ్యమును గూర్చి మీ రేమాత్రమును బెంగపెట్టుకొనవలదు.

అనపోతా — నీవు చెప్పినట్లు నేను బడలియున్నాను. రవంత విశ్రాంతి గైకొందును. నీవు కూడ ఈరాత్రి మనస్సు నలజడి పెట్టుకొనక పూర్ణమైన విశ్రాంతి ననుభవింపుము. ఎంత సేపటికయిన నిన్ను వీడవలె ననియుండదు గాని ఇక నిక్కడ జాగుచేసినచో నమాత్య శేఖరుని వలన మాట వచ్చును.

అనపోతా —
విజయాంబ — } (చేతులు జోడించుకొని)

'పాహి' యటన్న మా హృదయభావ నిరూపణ చేసి చేసి — వి
ద్రోహులు దేశమాతపయి దూసికత్తులు మొక్కవోవ నే
సాహసమాచరించెదరొ! సాయము గోరి వరంబు నియ్యెడన్
'దేహి' యటంచు వేడితిమి దేవతలార! యనుగ్రహింపుడీ!

[తెరపడును]

మూడవ రంగము

[రంగము : మాదానీని శిబిరము.
ప్రవేశము : శయ్యపయి గూర్చుండి మాదానీడు]

మాదానీడు — తల్లీ! విజయాంబ! ఆజన్మాంతమునేనిట్లాక్రోశించు

చుండవలసిన దేనా ? స్వప్నమందయిన నాకు నీ సందర్శనము లభింపదా ?

[ప్రవేశము : పురుషవేషముతో — విజయాంబ]

మాదానీడు — ఓయీ, ఎవరు నీవు ? సెలవు లేవిదే లోనికి ప్రవేశించి నావు ?

విజయాంబ — (కత్తిని దూయును)

మాదానీడు — ఆ — ఏమి నీ కండకావరము ? (అని మొలనున్న కత్తిని దూయును)

విజయాంబ — నాయనగారూ ! ఆయాస మెందులకు ? ఈ కత్తిని మీచేతి కందిచ్చుటకే యొరనుండి తీసితిని. ఇదిగో ! దీనితో నాశీర్షమును ఛేదింపుడు (అని కత్తినందీయ బోవును.)

మాదానీడు — (తనచేతిలోనున్న కత్తిని జారవిడుచుచు) ఇది స్వప్నము కాదుగద ? (అని కన్నులు తుడుచుకొని నిదానించి చూచి) హా కుమారీ ! హా కుమారీ ! నీవు మరణించితి వనుకొంటినే ? నిజముగ బ్రతికియుంటివా ?

విజయాంబ — నిజమునకు బ్రదికిలేను. తండ్రీ ! సందేహింతురేల ? జీవచ్ఛవమునైన నా తలద్రుంచి నన్ను స్వర్గమునకు బంపరా ?

మాదానీడు — అమ్మా ! అంతటి ఘోరకార్యము నాచేతగాదు చేజేత పుత్రికావధము జేయునంతటి నృశంసుడను గాను నేను.

విజయాంబ — మాతృవధ ముందు పుత్రికావధ ఘోరకార్యమా ?

మాదానీడు — ఆ ! వెలమవీరావతంసునిపయి మాతృవధ మోపు చున్నావా ? చూడు. జాగ్రత్త !

విజయాంబ — జాగ్రత్త యని బెదరించి మీరు నన్ను చేయగలిగిన దేమి ? నా కంఠమును ద్రుంచెదరు. అంతేకదా ? ఇదిగో !

నా ప్రాణములను చంపగా గుచ్చి పుష్పోపహారముగ మీ పాద ములు సన్నిధిని సమర్పింపనుంటిని. నేను కోరుకొనుచున్నది, మీరు సంకల్పించినది ఒక్కటియేకాదా ?

మాదానీడు — తల్లీ! మాదానీడు స్త్రీవధను సంకల్పించునంతటి దుష్టచిత్తు డనుకొంటివా ?

విజయాంబ — స్త్రీవధయైనను మేలే! గోవధయైనను మేలే! బ్రాహ్మణ వధయైనను మేలే! అనేకవేల గోవులకును స్త్రీలకును బ్రాహ్మణుల కును మాతృస్వరూపిణియైన ఒకదేవతను యిప్పుడు మీరు వధిం చుట కుద్యుక్తులైనారు.

మాదానీడు — అబ్బబ్బ! రోమరోమ కూపమునను ఒక్కొక్క శూల ముతో పొడిచినను నాకింతబాధ యుండదు. నీ మాట లేమియు నా కర్థముగాకుండ నున్నవి.

విజయాంబ — తండ్రీ! అదిగో! ఆంధ్రమాత! అదే ఆమె శీర్షముపై నభయహస్తముంచి యాశీర్వదించుచున్న శ్రీశైల మల్లికార్జునుడు. అడుగో! ఆమెగుండెనుజీల్చ ప్రక్కలు జేయుటకు ఖడ్గము నూరు చున్న మాదానీడు.

మాదానీడు — ఆ! ఆ! ఎంతఘోరముగ మాటాడుచున్నావు ?

విజయాంబ — నామాటలకంటె మీ చేష్ట లెన్నియో వేలరెట్లు ఘోరతర ముగ లేవా ?

మాదానీడు — ఇందు నాయొక్కని మీదనే నేర మెట్లు మోపుటకు వీలు న్నదో తెలియకున్నది. ఇరుకక్షల వారును సిద్ధపడిననేగాని యుద్ధము సంభవింపదుగదా ?

విజయాంబ — తండ్రీ! ఇతరులజోలికి పోక తమరాజ్యమును తాము గోబ్రాహ్మణహితముగ పాలించుకొనుచున్నవారు రెడ్లు—వారిమీది కుడిచి కూర్చుండి యుద్ధమునకు వచ్చినవాడవు నీవు. ఎన్నివి,

ముల బ్రతిమాలినను నీ వీ యుద్ధసంకల్పమునకు స్వస్తిచెప్ప వైతివి. అందుచే నీ నిలయమున నిక వసింపరాదని ప్రచ్ఛన్న వేషమున దేశాంతరము చొచ్చితిని.

మాదానీడు — తల్లీ! నీవు నా యింట నడుగుపెట్టుట జనకుని యింటిలో సీత పాదము పెట్టినట్లుగ భావించి యహోరాత్రము లానందించు చుండువాడను. నీవు నాయెడ నెట్టి యన్యాయ మొనర్చితివి? నీవు కనబడకపోయిన తరువాత మనోల్లాసముతో మెతుకు ముట్టి నచో నొట్టు —

విజయాంబ — తండ్రీ! నీకు నాయెడ నిజమయిన యనురాగమున్నదని నేను విశ్వసింపను. నిజమైన యనురాగమే యున్నచో ఏ ప్రయోజనమును సాధించుటకయి నేను నీ యిల్లు విడిచిపెట్టియుంటినో నీ వూహించియుందువు. ఇప్పటికయిన నీ దురుద్యమమును విరమించుకొనక పోవుట చూడగ —

మాదానీడు — వెర్రిదానా! వెలమలకు ప్రాణములకంటెను పగ సాధించుట ప్రియతరము. అందుచేత నీవు కాదుగదా —

విజయాంబ — అదిగో! నాయనగారూ! అటు చూడుము. కాలయవనికను చీల్పవలయును — ఖడ్గముతోగాదు — అంతర్నేత్రములతో — అదుగో! ప్రాచీనాంధ్రసామ్రాజ్యలక్ష్మి! అటు గంగాతీరము మొదలుకొని యిటు కాంచీపురమువరకును గల నరపాలు రామెకు వింజామరలు వేయుచున్నారు. అటు అజంతా మొదలుకొని యిటు అమరావతివరకును గల శిల్పు లామెకు సింహాసనములు చెక్కుచున్నారు. అటు రోమకదేశము మొదలుకొని యిటు చీనాదేశమువరకును గల వర్తకులామెకు కానుకల బంపుచున్నారు. ఈనాటి బహు నాయకత్వము ఈనాటి మనస్పర్థలు — ఈనాటి స్వార్థపరత్వము — ఆనాడు విజృంభించి యుండినచో దేశమంతటి యుచ్ఛదశ ననుభవింపగలదా?

మాదానీడు — దూరపుగొండలు నునుపు. అనాడుమాత్రము పంచితనము ముద్దగట్టిన దండువా? రామరాజ్యము వెన్నంటియే రావణరాజ్యమున్నది. దేశమునందలి ప్రజ లందరును పూర్ణముగ రావణు లగుటకాని ఎన్నడును తటస్థింపదు.

విజయాంబ — ఆ మాత్రము స్వస్వరూపజ్ఞాన ముందిన చాలును.

మాదానీడు — ఆ! ఆ! ఎంతపోటు పొడిచితివి?

విజయాంబ — నాయనగారూ! క్షమింపుడు. మీరు చెప్పినట్లు అంతఃకలహము లేదో యొక రూపమున నెప్పుడును నున్నవేకాని వెనుకటి దినములకు ఈ దినములకును ఒక్కయంశమున భేద ముండితీరవలెను. దేశమున కాపద తటస్థించినపుడయిన ప్రజలు లేమ యంతఃకలహములను మరచిపోయి ఏకముఖముగ బని చేసి యుందురు; లేకున్న నంతటి యఖండ వైభవ మాంధ్రదేశ మనుభవించియుండదు.

మాదానీడు — ప్రస్తుత రాజకీయ పరిస్థితులను దెలిసికొనక నీవు మాటాడు చున్నప్పుడు నే నేమి చెప్పగలను?

విజయాంబ — అయ్యయ్యో! నేనీ నడుమ చేయుచున్న పని యేమను కొంటిరి? దేశాటన మొనర్చి రాజకీయ పరిస్థితులను చక్కగ గమనించితిని. ఆటలో నిమగ్నుడై కూర్చుండినవానికి తోచని ఎత్తులు ఈవలనుండి చూచుచున్నవానికి తోచును. అంతఃకలహ ముల కిది యెంతమాత్రమును తగిన సమయముకాదు —

మాదానీడు — మేము శస్త్రజీవులము — ఇది మాకు స్వధర్మము.

విజయాంబ — స్వధర్మమున కెంతటి విపరీతార్థమును నెలవిచ్చుచున్నారు? మాతృదేవత మంగళసూత్రమును శస్త్రముతో ఛేదించుట స్వధర్మమా? పచ్చగ పెండ్లిపందిరివలె నున్న దేశమునకు

నిప్పు పెట్టుట స్వధర్మమా? జాతి కంతకును కిరీటమువలెనున్న నాయకులను వధింపజూచుట స్వధర్మమా? ఏమి మాటాడరేమి?

మాదానీడు — కుమారీ! చిన్నతనమునుండియు ని న్నెరుగుదును. నీ వెన్నడును నాయెదుట నిట్టి యావేశముతో మాటాడియెరుగవు. ఈదినమున నేదో యొక దేవత ని న్నావహించియుండవలెను. నీకు నేను ప్రత్యుత్తర మీయజాలకపోవుచున్నాను. న న్నిప్పు డేమి చేయమందువు?

విజయాంబ — నాయనగారూ! భారతదేశభాగ్యమున కధినేతలగు ముప్పదిముక్కోటి దేవతలును ఈ ముహూర్తమున మి మ్మభినందించి యాశీర్వదించుచున్నారు — ఏనాడు జయచంద్ర హతకుడు స్థానేశ్వరమున దేశద్రోహగీతము నాలపింప నారంభించినాడో, నాటి నుండి నేటివరకు నాతని మానసికపుత్రు లని చెప్పదగిన తరువాతి దేశద్రోహులుకూడ నదేగీత మందుకొని రాగముకాని తాళము కాని మార్చకుండ నాలాపనము సాగించుచున్నారు. ఇప్పుడు రవంత విరామము సిద్ధించినట్లు గనవచ్చుచున్నది —

మాదానీడు — నీమాటలు వినినకొలది నా హృదయము కంపించుచున్నది.

విజయాంబ — మీ మనఃపరిణామము చూచినకొలది నా తనువు పులకరించుచున్నది. మొన్న మొన్న నేగదా రామదేవహతకుడు రెండవ జయచంద్రుడయి యాంధ్రసామ్రాజ్యమును తనపొట్టను బెట్టుకొనినాడు!

మాదానీడు — తల్లీ! నీ స్వనములో నేడు దేవతలు ప్రతిధ్వనించుచున్నారు —

విజయాంబ — తండ్రీ! మీ హృదయమున నేడు భగవంతుడు ప్రత్యక్షమగుచున్నాడు. ఇప్పటికి మూడు శతాబ్దములకు పూర్వము ప్రారంభించిన భారతదేశ పారతంత్ర్య నాటకమునకు నేటితో భరతవాక్యము చెప్పినట్లయినది —

మాదానీడు — ఎట్లు

విజయాంబ — ఎప్పుడు నా ప్రార్థనకు మీరు సుముఖులయి యుద్ధమునకు విముఖులయి స్వజన రక్తపాతమునకు స్వస్తి చెప్పబోవుచున్నారో అప్పుడే దేశాభ్యుదయమారంభమయినట్లు కాదా? ఇంతవరకు మనదేశీయులేగదా మనదేశమును గెల్చి పరరాజుల కర్పించినది?

మాదానీడు — తల్లీ! కొందరు వ్యాఖ్యాతలవలె నామాటలకు నే నుద్దేశింపని విశేషార్థమును గల్పించు కొంటివి. దేనిని సంకల్పించుటకు గాని నాకు స్వాతంత్ర్య మెక్కడిది? అన్నగారి యాజ్ఞ ననుసరింపవలసినవాడనేకదా!

విజయాంబ — తండ్రీ! అంతేనా? స్వయముగ ధర్మాధర్మ నిర్ణయ మొనర్చుటకు తగిన వివేకము మీకున్నను అనుసరించుటకు స్వాతంత్ర్యము లేదా?

మాదానీడు — ఇప్పుడు నీవు చెప్పనేచెప్పితివిగాదా? ఎవరికి వారే నాయకు లగుటవలన దేశమున కెంత యనర్థదాయకమో, చిరకాలముక్రితమే నా జీవితమును మా యన్నగారి పాదముల కంకిత మొనర్చికొంటిని.

విజయాంబ — మీ సౌభ్రాత్రమునకు సంతసింపవలసినదే. కాని దానిని మీరు దేశసేవ కేల వినియోగింపరాదు? నిజపరిస్థితు లన్నియు తెలియఁజరచి యుక్తియుక్తముగ నిరూపించినచో మీయన్నగారు కూడ మీయభిప్రాయముతో నేకీభవింపవచ్చునుగదా! ఆయన పేర నేల వ్రాయరాదు?

మాదానీడు — ఏమని వ్రాయను? నా కీ యుద్ధభూమి చూడగనే ఒడలు కంపమెత్తుచున్నదని వ్రాయనా?

విజయాంబ — ఆహా! స్వజాత్యభిమానమున్న ఏ యాంధ్రునికైన నీ యుద్ధభూమి చూడగనే ఒడలు కంపమెత్తవలసినదే.

మాదానీడు — నీవు బౌద్ధ ధర్మమును పురస్కరించుకొని మాటాడు చున్నావు గాని —

విజయాంబ — ఆర్యధర్మము మాత్రము ధర్మ క్షేత్రమున యుద్ధ మొనర్చి నచో వీరస్వర్గము లభించునని చెప్పినది కాని —

మాదానీడు — అమ్మాయీ ! నీ తోడ యుక్తికి ప్రతియుక్తి చెప్పుట కష్టము—

విజయాంబ — ఏ కష్టమును లేకుండనుండు మార్గమును నే నిదివరకే మనవి చేసికొంటిని గాదా ? ఇదిగో! చేతులు జోడించుచున్నాను. నాతో బాటు ఈముహూర్తమున శాతవాహనచక్రవర్తుల యాత్మలు—ఇక్ష్వాకు రాజపుంగవుల యాత్మలు — చాళుక్య చోళసార్వభౌముల యాత్మలు చేతులు జోడించుకొని "మే మల్లారుముద్దుగ లాలించి పెంచుకొనుచు వచ్చిన యాంధ్రలక్ష్మిని హత్యచేయకుము" అని ప్రార్థించుచున్నవి.—

మాదానీడు — తల్లీ ! ఈ యుదయమున నే ముహూర్తమున నీ ముఖార విందమును సందర్శించితినో ఆ ముహూర్తముననే నా చేతినుండి అప్రయత్నముగ ఖడ్గము జారిపోయినది.

విజయాంబ — జారిపోయిన ఖడ్గమును మరల తీయవలదు — తీసినచో నా శిరచ్ఛేదమునకే తీయవలెను. —

మాదానీడు — అబ్బబ్బ ! అమంగళము ప్రతిహత మగును గాక !—

విజయాంబ — తండ్రీ ! నాయొక్కతె వధపేరు చెప్పగనే ఇంత కంట గించుకొనుచుండిన మీరు ఈ యుద్ధభూమిని హతులయిన వేనకు వేల వీరుల భార్యలను, కుమార్తెలను, తల్లులనుగూర్చి యాలో చించితిరా ? వారు మాత్రము మీ బిడ్డలు కారా ?

మాదానీడు — అబ్బబ్బ ! నా హృదయము నెందులకు తునుకతునుకలుగ ఖండింతువు ?

[ప్రవేశము ప్రతీహారి]

ప్రతీహారి — దేవా ! ఆంధ్రక్షమామండలేశ్వరుని యొద్దనుండి యాంతరంగిక లేఖ.

(అని యొక జాబును చేతికిచ్చును).

మాదానీడు — (చదువుకొని తనలో) ఎంత ఘోరము ! సుల్తాను మా మీదికి దండయాత్రకు వచ్చుచున్నాడా ? అన్నారెడ్డి చెప్పినదంతయు జరిగినది. (ప్రకాశముగ) అమ్మా ! నీ ప్రార్థనకు దేవతలు ప్రసన్నులైరి. ప్రస్తుతము యుద్ధ మాపవలసినదని యాజ్ఞ వచ్చినది. —

విజయాంబ — నాయనగారూ ! నా చనవు కొంతవరకయిన చెల్లించితిరి. అదియే పదివేలు. నమస్కారము — పోయివచ్చెదను.

మాదానీడు — అమ్మా ! ఎక్కడికి పోయెదవు ? అసలు నిన్నింతదనుక నడుగమరచితిని. ప్రచ్ఛన్న వేషమున నున్న నీకు లోనికి ప్రవేశ మెట్లు దొరికినది ?

విజయాంబ — చిన్నతనమునుండియు మీ యొద్దఁ బెరిగిన దానను. ఆ మాత్రము మీ సంకేతములనే సంపాదింప లేకపోదునా ? నా నిమిత్తము ప్రతీహారిని బాధింతురేమో —

మాదానీడు — బాధింతునా పూజింతును గాని. — వచ్చినదానవు మరల నెక్కడికో పోయెదననుచున్నావేమి ?

విజయాంబ — ఇంతవరకు నా సంకల్పము పూర్ణముగ ఫలింప లేదుగదా?

మాదానీడు — నీ సంకల్ప మేమని ?

విజయాంబ — ఎన్నిటికయిన రెడ్లును మీరును ఒక్క కంచమున గుడిచి ఒక్కమంచమున నిద్రపోవగ చూడవలెనని —

మాదానీడు — అది యసంభవము ! అసంభవము !

విజయాంబ — అది యసంభవమైనచో నేను మీ యింట మరల నడుగు పెట్టుట యంతకంటెను నసంభవము.

మంగళతూర్యఘోషముల మంజులనిస్వన మొప్ప మాగధీ
యాంగన లాంధ్రవీరులకు హారతులెత్తినవేళ నెంతగా
పొంగితివో ! యశఃకలశి బోరగిలంబడ నిప్పు డెంతగా
క్రుంగెదవో ! జగజ్జనని ! ఘూర్ణిలకమ్మ, మహాంధ్రరాష్ట్రిమా !

[నిష్క్రమించును]

మాదానీడు — హా ! నా జీవితప్రభ నిష్క్రమించుచున్నది. పరిస్థితు లెంత విషమించినవి ? నిలుచున్న పాటున రావలసినదని యన్న గారి యాజ్ఞయా ? అరచేతిలోని విజయ మైంద్రజాలికుని మంత్ర ప్రభావముచే నెగిరి పోయినట్లుగ మాయమైనదా ? పట్టుదల యొక్కటే పెనుభూతమువలె పీడించుకొని తినుచున్నదా ? విజయాంబ కట్టకడపట పలికిన వాక్యము మాత్రము నా చెవులలో గింగురుమని మారుమ్రోగుచున్నది. —

మంగళతూర్యఘోషముల మంజుల నిస్వన మొప్ప మాగధీ
యాంగన లాంధ్రవీరులకు హారతు లెత్తినవేళ నెంతగా
పొంగితివో యశఃకలశి బోరగిలంబడ నిప్పు డెంతగా
క్రుంగెదవో ! జగజ్జనని ! ఘూర్ణిలకమ్మ, మహాంధ్రరాష్ట్రిమా !

[తెర పడును]

తెలుగు వెలుగు

అయిదవ అంకము

మొదటి రంగము

[ధరణికోటలో ననపోతారెడ్డి యభ్యంతర మందిరములో నొకగది.
ప్రవేశము : భోజనానంతరము తాంబూలములు వైచుకొనుచు సుఖాసీనులయి
అనపోతారెడ్డి, పురుషవేషమున విజయాంబ]

అనపోతా — ఎంత సాహసము! ఎంత సాహసము! ఇదివరకు మాదా నీనితో మీకేమయిన పరిచితియున్నదా?

విజయాంబ — పరిచయమున కెంత గావలయును: "నీవు ఆంధ్రపుత్రుడవు గావా? నీకు బుద్ధిలేదా?" అని చీవాట్లు పెట్టుట కెవరయినను చాలరా?

అనపోతా — అంతమాత్రము చేతనే యాతనిబుద్ధి మరలిన దందురా?

విజయాంబ — నా మాటవలననే యాతనిబుద్ధి పూర్ణముగ మరలినదని నిశ్చయించుటకు వీలులేదు. కాని చాలవరకు మెత్తబడినాడు. ఇంతలో "రోగియు పాలే కోరినాడు. వైద్యుడును పాలేచెప్పినా" డనినట్లుగ అన్నగారి యొద్దనుండి యుద్ధ మాపుచేయవలసినదని ఏదో శ్రీముఖము వచ్చినది. బహుశః బహమనీసుల్తాను రాజగిరి పైకి దండయాత్రకు బయలుదేరి యుండునని నాయూహ —

అనపోతా — అసలు మీకు వారి శిబిరములోనికి ప్రవేశ మెట్లు చిక్కినది?

విజయాంబ — ప్రాణములకు తెగించినవానికి ప్రవేశము చిక్కుట కేమున్నది? ప్రతీహారికి రెండుప్రహరణము లిచ్చితిని.

అనపోతా — అయినచో మిమ్ము వారు మరల విడిచిపెట్టుట యెట్లు సంభ వించెను ?

విజయాంబ — ఎన్ని చెప్పినను మాదానీనియొద్ద కొంత యౌదార్య మున్నది కాని లేకపోలేదు. దేశము దురవస్థ వర్ణింపగనే అతని మనస్సు కూడ కరగి, నాపయి కొంత మొగ్గర ముదయించినది—

అనపోతా — ఘాతుకమృగములకు కరుణారసము, మాదానీని కౌదార్య మునా ? నేను నమ్మను. మీరు చెప్పినట్లుగ ఏదో దేవత మిమ్మావ హించి మీచే నీ కార్యము నిర్వహింపచేసినది. ఏమైనఁ గానిండు, మీరు నేడు మా రాజ్యమునకు చేసిన మహోపకృతి మే మెన్నటికి మరవజాలము.

విజయాంబ — మీ రట్లు సెలవీయదగదు. ఇది యంతయు నా స్వార్థము నాశించి నేను చేసికొనుచున్నది గాని యింకొకరి నెవ్వరిని ఉద్ధ రించుటకు గాదు.

అనపోతా — అమాత్య శేఖరులు నేటి మీ సాహసమునకు చాల సంత సించిరి. మిమ్ము మంత్రివర్గములోఁ జేర్చుకొనెద మనుచున్నారు. రేపు మహారాజీ నగరమునకు దయచేసి యిక్కడనే నిండుకొలు విచ్చునని యిప్పుడే వర్తమానము వచ్చినది. కొలువులో మీ సేవను ప్రశంసించి మీకు మంత్రిపదవి నిప్పించెదరట.

విజయాంబ — మీ ప్రశంస వినగ నాలో నాకే సిగ్గువేయుచున్నది.

అనపోతా — ఆ...(అని ఆవులించుచు చిటుకవేయును)

విజయాంబ — మీకు నిద్దుర వచ్చుచున్నట్లున్నది. నేను సెలవు తీసి కొందునా ?

అనపోతా — మీరుకూడ ఆ శయ్యపై రవంతసేపు విశ్రమింపరాదా ? ఈ దినమున నేను చేసినపని యేమియు లేకున్నను మనస్సులో పడిన యారాటమునకు కన్నులు బరువెక్కి మూతపడుచున్నవి.

విజయాంబ — నాకు పగటిపూట నిద్దుర యలవాటు లేదు.

[అనపోతారెడ్డి కూర్చుండియే నిద్రపోవును]

విజయాంబ — ఈతనికి మాటలాడుచుండఁగనే నిద్రపట్టినదే ! ఈతని సన్నిధిని ప్రాణములు వీడు నవకాశము చిరకాలమునకు దొరకినది. ఈ తరుణము మించినచో మరల దొరకదు. పరమేశ్వరా ! ముందు జన్మమున నయిన నా కీతనిని పతిగ ననుగ్రహింపుము.

(అని యాత్మహత్యకై కత్తిదూయును.)

(తెరలో : రామాప్రెగ్గడ — ద్రోహీ ! ఆగుము ఆగుము.

[అని చివాలున ప్రవేశించి విజయాంబ దక్షిణహస్తమును బట్టుకొనును. అతని వెనుకనే కొందరు భటులు ప్రవేశింతురు.]

రామాప్రె — (బిగ్గరగ) ఎంత పాపాత్ముడవురా ? ఎంత దుర్మార్గుడవురా! మొదటినుంటియు నే ననుమానించుచునే యుంటిని.

అనపోతా — (కన్నులు నులిమికొనుచు) ఏమి యీ నిద్రాభంగము (కన్నులు తెరచిచూచి) ఏమి యీ దృశ్యము ! (అని విస్మయము)

రామాప్రె — కుమారా ! మేము నీకు నిద్రాభంగము చేయక యుండినచో నీ గోముఖవ్యాఘ్రిమీనరికి ఎంత దారుణ మొనర్చియుండునో యెరుగుదువా ?

అనపోతా — సచివోత్తమా !—మీరు కంటికి రెప్పవలె మమ్ము కాపాడు చుండగా మా కొక యాపద తటస్థించునా ? మీ కీతని యుద్యమము నెట్లు గనిపెట్టితిరి ?

రామాప్రె — కుమారా ! మొదటినుండియు నేను చెప్పుచుండుటలేదా ? ఈతని వాలకము నాకు చాల ననుమానాస్పదముగ నున్నది. ఈతఁ డీ యుదయమున మాదానీని శిబిర మెప్పుడు ప్రవేశించెనో అప్పటి నుండియు నాకు మరింత యనుమానముగ నున్నది. ఈతడు వారి యాంతరంగికుడే గాకున్నచో వారి యభ్యంతర శిబిరమున కీతని కంత సునాయాసముగ ప్రవేశము లభించునా ?

అనపోతా — ఈతడు మాదానీని యనుచరు డందువా ?

రామాప్రె — ఇంకను సందేహమా? మాదానీ దంత యకస్మాత్తుగ 'ధర్మదార' పట్టించుటకూడ నా కనుమానముగానే కనవచ్చినది. ఈతడు రహస్యముగ నీ ప్రాణములను దీసె దనని యాతనికి వాగ్దాన మిచ్చినమీదట నాతడు సంతృప్తి వహించి వెనుకకు పోయియుండును.

అనపోతా — మీ యూహ ఒక్క యంశముతో నతుకకుండ నున్నది— ఆ రాత్రి నేను హాతుడ నగుటకు సిద్ధముగ నున్న సమయమున నీత డెందులకు నన్ను రక్షింపవలెను? "కాదలచిన పని గంధర్వులే చేయుచున్నా" రని యూరకుండవచ్చునే !

రామాప్రె — నీ వొక్కడవే హతుడవైనచో ప్రయోజనమూ తక్కువ గాదా ? నీ విశ్వాసము నార్జించుకొని తాను కూడ నీ యతిథియై కోటలో ప్రవేశించి రాజకీయ రహస్యము లన్నియు గనిపెట్ట వలెను. లేకున్న నీతడు కల గనినట్లు నిన్ను హత్యచేయు సమయమున కచ్చటి కెందులకు రావలయును? అప్పటి హత్యా ప్రయత్నము కూడ ఈతని పన్నాగమే యైయుండవలెను.

అనపోతా — ప్రపంచములో నెచ్చటను అంతటి కపటనాటక మసంభవము.

రామాప్రె — నాయనా ! నన్ను క్షమింపుము. నీకు చిన్నతనము.

అనపోతా — అమాత్యశేఖరా ! ఏదైన నిశ్చయమునకు వచ్చుటకు పూర్వము మనము యుక్తాయుక్తములను బాగుగా విచారింపవలసి యుండును. మనకు నిజముగ శత్రువైన వానిని మిత్రుడను కొనుటవలన వచ్చు నష్టముకంటె నిజముగ మిత్రుడయిన వానిని శత్రు వనుకొనుటవలన నష్ట మధికము.

రామాప్రె — ఉత్తమనీతిలో నీవు చెప్పిన సిద్ధాంతము సరియైనదే. కాని రాజనీతి యందుల కంగీకరింపదు. భారతము పరీక్షించినచో

రాజులు ఎంతటి మిత్రు నయినను నమ్మినట్లు నటించుచు నమ్మ రాదని వచించుచున్నది.

అనపోతా — ఈతని ముఖము చూచినచో ద్రోహబుద్ధుల కాతని హృదయములో తా వున్నట్లు కానరాదే ?

రామాప్రె — అయ్యయ్యో ! ఇప్పుడు నీ వీతడు వధించియుండినచో మా గతి ఏమి కావలసినది ? ఆంధ్రదేశ చరిత్రమునకు మకుట మనదగిన మహావీరుడు అకారణ మరణముపాలయి దేశ మరాజకము గావలసినదేనా ?

అనపోతా — సర్వేశ్వరుడు భక్తసంరక్షకుడు గదా ! మన కాపద రానిచ్చునా ?

విజయాంబ — (తనలో) మహాపురుషా ! ప్రేమించిన నిన్నే ప్రేమింప వలయును. నా జన్మ మీ ముహూర్తమున సార్థక మయినది.

అనపోతా — (విజయాంబవంకచూచి) మిత్రమా ! నీ చర్యలు విపరీతముగ నున్నవే ! నీ వేమి చెప్పెదవు ?

విజయాంబ — ఏమియు చెప్పను. ఏ శిక్ష విధించినను చిరునవ్వుతో స్వీకరించుటకు సిద్ధముగనున్నాను. విధించు శిక్ష మరణమునకు తక్కువ కానీయకుడు.

అనపోతా — అమాత్యశేఖరా !—ఈతని చరిత్రలో నేదో యగాధవిశేష ముండితీరవలెను. మనము తొందర పడరాదని నా యభిప్రాయము. ఈ సమయమునకూడ నింత ధైర్యముతో జవాబుచెప్పుట ప్రాకృత పురుష లక్షణము గాదు.—

రమాప్రె — యువరాజా ! నీ వెన్ని చెప్పినను నీ మాట నేను వినదలచు కోలేదు. వినుట దేశక్షేమకరము కాదు—నీ తండ్రికి నిన్ను సురక్షితముగ నొప్పచెప్ప వలసిన బాధ్యత నాపై నున్నది. (భటులతో) ఈతనిని తక్షణమే కాలుచేతులు బంధించి కారాగృహ

సుంపుడు. రేపు సిందోలగము గదా ? అప్పుడే నేరము
ణ జరుగును.—(అనపోతారెడ్డితో) విచారణ గాకుండ
క మీతని కెట్టి శిక్షయు విధింపను.

(భటులు బంధిత యగు విజయాంబతో నిష్క్రమింతురు
రామాపెగ్గడ నిష్క్రమించును)

చెల్లెలీ ! ప్రౌఢకావ్యమువలె నీ చరిత్రము నా కవగాహనము
ండ నున్నదే ?

మ్రింగలేక విషపాన మటంచు త్యజింపలేక యా
శోకల ప్రథం లోకమునన్ మరపించు శక్తికిన్
ం యెరుంగక బ్రకీర్ణ మనస్కత స్నిగ్ధవేదన
గ్రాగు పావలపుసౌఖ్యరసంబును గ్రోలు చున్నడో !

రెండవ రంగము

[ధరణికోటలో కొలువుకూటము]

(తెరలో వైతాళికులు)

గేయము : మంజరి.

శ్రీశైలశిఖరమ్ము శీర్ష భాగమ్ము ;
గోదావరీగంగ స్వాదుమానసము ;
నీల పెన్నేటివేణి నీకు కృష్ణాంబ ;
ధాన్యవాటిక నీదు ధర్మాసనంబు ;
ఆంధ్రరాజ్యస్థాపనాచార్యుడైన
వేమవసీశుండు నీ మనోహరుడు ;
దీపాలదిన్నెపై తీర్చి కూర్చున్న
తేనె జిల్కెడురాణి ! తెనుగునా రాణి !
నీకు మంగళమమ్మ ! నిత్యకళ్యాణి !

పాడుచుండగ తెర యెత్తవలెను. రంగస్థలమున సేనా నాయకుడు
త రాజులు మొదలగువారు, ముఖ్యముగా కవి ఎర్రాపెగ్గడ, మంత్రి
పెగ్గడ, యువరాజు అనపోతారెడ్డి రాజా గమనమును నిరీక్షించుచు
సనములపయి గూర్చుండుదురు. మాగధబృందము వచ్చి "సందడి

దూరము" అని బిగ్గరగ నరువగనే అందరు లేచి నిలుచుందురు. తరువాత
వందిబృందము ప్రవేశించి]

వల్లవాదిత్య, జయ విజయీభవ! సంగ్రామధనంజయ, జయ
విజయీభవ! అపరిమిత భూదాన పరశురామ? జయ
విజయీభవ! వీరనారాయణ! జయ
విజయీభవ! బ్రహ్మాకుండి సహ్యజా గౌతమీ జల
క్రీడావినోద, జయ విజయీభవ!

[అని యరుచుచుండగ పోలయ వేమారెడ్డి ప్రవేశించి సింహాసనమునకు నమస్కరించి
సభకు నమస్కరించి నిలువబడియుండును]

ఎర్రాప్రెగ్గ—
(అక్షతలు దాల్చి పోలయ వేమారెడ్డిని సమీపించి)

విద్యాతపో వృద్ధ విప్రుల కగ్రహా
రము లిచ్చి పూజించు స్వమతర క్తి
పాడిపంటలు సదా వర్ధిల్ల ప్రజకెల్ల
రామరాజ్య మొసర్చు నీమయు క్తి
హిందూ మహా ధర్మ సౌందర్య రక్షణ
ప్రాభవోపేతమౌ బాహుబలము
హేమాద్రివరికీ ర్తితా మిత వ్రతదాన
నివహానిర్వహణ చిహ్నిత విభూతి
ఇష్ట దేవతలై నీదుకష్టములను
దొలచి విజయంబు గూర్చె నిర్మలచరిత్ర
ధాన్యవాటిక నా చంద్రతారకము గ
వెలుగొనుమయ్య యాంధ్రభూపాలమౌళి!

(అని యక్షతలు వేమారెడ్డి శిరముపై నుంచును.)

పో. వేమా — (తల వంచి) బ్రాహ్మణాశీర్వచనము పరిగృహీతము.

(అని ఎర్రాప్రెగ్గడకు నమస్కరించి యాసీనుడగును. ఎర్రాప్రెగ్గడ తన యాసన
మునకు బోయి కూర్చుండును.)

మహామాత్య! ఇప్పటికి మన నగరము మనకు నిలబడినదా?

దామాప్రె — మహారాజా! ఇప్పటి దేశపరిస్థితులలో నిదికూడ యొక ఘన
కార్యము క్రిందనే మనము సంతసింపవలెను.

పో.వేమా — ఇంతలో నీ దేశపరిస్థితులు బాగుపడునట్లు నాకు తోచదు.
తల్లీ ! ఆంధ్రమాత !

విశ్వవిపంచి కావిమల గానరసంబు
    నీవాణి నొకమారు నించెనేమొ ;
నవఖండపాలినానందకందళముల
    నీడెంద మొకమారు నిండెనేమొ ;
పూర్వదిగ్వల్లరీ పుష్పనికుంబంబు
    నీచెంత నొకకొంత పూచెనేమొ ;
పశ్చిమాశామణి బాల్యాన రత్నకేళి
    నీక్రొన్నెల నొకటింట నెగడెనేమొ ;

వెనుకటి దినంబు లెల్లను విస్మరించి
బ్రతుకుచున్నాము జీవచ్ఛవంబులట్లు ;
తొంటి యౌన్నత్య మాత్మకు దోచినపుడు
గుండె వ్రక్కలు గాకుండ నుండగలమె ?

ఎర్రాప్రెగ్గ —

ఉత్తమోద్యమముల కుర్రూటలూరుచు
    స్వాగతం బొసగు నుత్సాహశక్తి
త్రికరణశుద్ధిగా నకలంకఋజుమార్గ
    గామియై యేగు నిష్కపటవృత్తి
తనవారి పెరవారి తారతమ్యముతోడ
    వీక్షింపజాలని విపులదృష్టి
అడుగుపెట్టిన చోట మడమ ద్రిప్పక నిల్చి
    యాహుతి యైపోవు సాహసంబు

ఎన్ని సుగుణంబు లున్నను నేమి ఫలము ?
పోదు మనయాంధ్రజాతికి భేదబుద్ధి ;
రాదు స్వజనానురాగంబు ; లేదు దీక్ష ;
కాదు ముమ్మాటికిని గూడ కార్యసిద్ధి.

పో.వేమా — సరే కానిండు. విధి కెదురీద నెవరితరము? సచివాగ్రణీ !— యుద్ధమున మనపక్షమున ప్రాణము లర్పించిన మహాశూరుల కుటుంబములకు తగినవృత్తు లేర్పరుపబడినవా

రామాప్రె — ఆ...యివిగో ! (అని కొన్ని శాసనముల నిచ్చును.)

పో. వేమా — (భటుడు చూపగ చూచి తల యూచిన పిమ్మట వానిపై నొక యుద్యోగి రాజ ముద్రలు వేయును.)

రామాపె — నిర్వక్ర పరాక్రమ ధుర్యులగు రెడ్డి, కమ్మ, తెలగకుల భూషణులారా! ప్రాచీన పై భవమునకు పట్టుగొమ్మయు, ఆంధ్ర విద్యాపీఠముల కలంకారమును అగు నీ నగరలక్ష్మిని రక్షించుటలో తోడ్పడిన మీ భుజబలమును మెచ్చుకొనుచు మీ కీ సంభావనా శాసనము లీయబడుచున్నవి. (అని కొన్ని శాసనముల భటుని కీయగ రాజు శిరఃకంపమును గైకొని యాతి డుద్యోగి కిచ్చి ముద్రలు వేయించును)

రామాపె — మహారాజా! ఒకానొకవ్యక్తి యువరాజును హత్యచేయుటకు యత్నించినది. రాజకుటుంబముపట్ల నేర మగుటచే నది నిండుకొలువున విచారణ కాదగి యున్నది.—

(భటులు బద్ధయై పురుష వేషమునను్న విజయాంబను ప్రవేశపెట్టుదురు)

రామాపె — మహారాజా! ఈతని వృత్తాంతము కడు విచిత్రముగ నున్నదని యిదివరకే తమకు మనవిచేసికొని యున్నాను. ఓయీ! నీవు యువరాజులుంగారిపట్ల స్వామిద్రోహివై వారిని నిద్రలో నుండగ పొడిచి చంపుటకు యత్నించినట్లు నీ మీద నేరము ఆరోపితమైనది. — దీనికి నీ వేమి చెప్పెదవు?

విజయాంబ — ఏమియును చెప్పదలచుకొనలేదు. ఇష్టమునచ్చిన శిక్షను విధించినచో ననుభవించుటకు సిద్ధముగ నున్నాను.

రామాపె — రాజకుటుంబములోనివారి నెవరినైన నను హత్యగావించుటకు యత్నించిన నేరస్థుని కన్నులను కనకనలాడు నినుపశలాకలతో పొడిచి కరచరణాదులను ఖండించు చిత్రవధ విధింపవలెనని శాసనము.—

అనపోతా — మహారాజా! నా దొక్క మనవి యున్నది. ఒకసారి

కృష్ణాతీరమున నొంటిగ కొందరు ద్రోహులతో పోరాడుచు జీవిత
ముపై నిరాశ చేసికొనియున్న సమయమున నత్తుపడి [illegible]
రక్షించెను. అట్టి యీ యకారణబాంధవుడు నన్ను వధించుటకు
యత్నించెననగ నేను నమ్మజాలకున్నాను.

రామాప్రె — నీవు నిద్రించునపుడు నీ ప్రక్కను గూర్చుండి ఖడ్గము
నొరనుండి తీయుచుండగ నీతనిని నేను పట్టుకొంటిని [illegible]

అనపోతా — కూర్చుండి ఖడ్గము తీయుచున్నచో నది యాత్మరక్షణకై
యుండును గాని యన్యవధకై యుండదే ?

రామాప్రె — అతని క్షేమమును గూర్చి యాతనికి లేని పట్టుదల నీ కేల ?

అనపోతా — ఒకవేళ నిరపరాధిని వధించినచో నది మన రాజ్యమునకు
కరిష్టదాయకము గాదా ?

శ్రీ.వేమా — నాయనా ! ఇది విషమపరిస్థితివలె గానవచ్చుచున్నదే! [illegible]
చారిత్రమును గూర్చి యాతడు చెప్పడు; మనకు తెలియదు !
ఇంకేమి గతి ?

అనపోతా — ఈత డాక పేదరాశి పెద్దమ్మ యింటిలో [illegible]
ఆమె నడిగినచో ఈతని వృత్తాంత మేమైన తెలియ
వచ్చును.

(ప్రతీహారి తొందరగ ప్రవేశించును)

ప్రతీహారి — మహామంత్రిగారు నిన్న కారాగారమున ప్రవేశపెట్టిన
ముసలమ్మ యొకసారి రాజదర్శన మిప్పించవలసినదని పదేపదే
మమ్ములను బాధించుచున్నది.

రామాప్రె — (రాజుతో) ఆమెయే పేదరాశి పెద్దమ్మ. (భటునితో)
ఆమెను త్వరగ ప్రవేశ పెట్టుము.

(ప్రవేశము : పేదరాశి పెద్దమ్మ).

రామాప్రె — అవ్వా ! యీ పడుచువాడు నీ యింట నీ పడుచు [illegible]
నాడుగదా ?

పే. పెద్దమ్మ — అవును బాబూ !

రామాప్రె — ఈతని వృత్తాంతము నీకు తెలిసినంతవరకు పూర్ణముగ జెప్పుము. పెద్దదానవు దేవునిముఖము చూచి నిజము చెప్ప వలయును.

పే. పెద్దమ్మ — నా భర్తయు నా ఏకపుత్రుడును సార్వభౌముని కయి తమ రక్తమును ధారపోసి అలూఫ్‌ఖానునితోడి యుద్ధమున వీరశయనము నొందినారు. నే నబద్ధమాడుదునా ? (పోలయవేమనవంక తిరిగి) బాబూ ! ఇందులూరి రుద్రరాజుగారిపేరు ఏనాడు వినియున్నారా?

పో. వేమా — కొలని ప్రతాపరుద్రులా ? రేచర్ల వారికిని మాకునుగూడ వారాయుధవిద్యా గురువులు కారా ? వారిపేరు వినియుండుట ఏమి ? మా బాల్య మంతయు వారి యింటనే గడచినది. ఇటు ఓరుగంటి తూర్పుగవని మొదలుకొని అటు సింహాచలమువరకు గల యాంధ్రభూభాగమును చక్రవర్తికిఁ బ్రతినిధిగ పరిపాలించిన మహానాయకులు, పాపము అలూఫ్‌ఖానునితో పోరాడుచు వీరస్వర్గమును చూరగొనినారు.

పే. పెద్దమ్మ — ఈమె వారి కుమార్తె.

పో. వేమా — ఈమె యెవరు ? ఈతడు పురుషుడు కాడా ?

పే. పెద్దమ్మ — పరాక్రమ సాహసాదిగుణములలో పురుషులనుకూడ నతిక్రమింపనేవచ్చును. కాని బ్రహ్మనిర్ణయమునుబట్టి ఈమె స్త్రీయే కాని పురుషుడు కాడు. తల్లీ ! విజయాంబ ! ఇంకను దాపరిక మెందులకు ?

(పై వేషమును తీసివేయగ విజయాంబ స్త్రీవేషమున నిల్చును)

పో. వేమా — ఈమె సార్వభౌముని సన్నిహితబంధు వనినమాట. అదిగో! ఆ వర్చస్సు చెప్పకయే చెప్పుచున్నది. ఎంత ప్రమాదము తప్పినది !

మా౹పె — ఒకసారి నే నడుగగా ఈమె నీ పె త్తండ్రి కుమారుడని చెప్పితివే ?

పే.పెద్దమ్మ — క్షమింపవలయును. ఇందులూరి రుద్రరాజుగారి మరణ సమయమునకు మాదానీడు సమీపమున నుండుటచే వా రాలనికి నీమె నొప్పజెప్పినారు. అప్పటి నుండియు నభిమానపు త్రికగ ఈమె నాతడు పెంచుకొనివచ్చినాడు.

రామా౹పె — యుద్ధసమయమున రాజాజ్ఞకు వ్యతిరిక్తముగ నీవు శత్రు పక్షమునకు సంశ్రయ మొసంగితివా ?

పే.పెద్దమ్మ — ఈమె శత్రుపక్షమో మిత్రపక్షమో మీరే నిర్ణయించ వలయును. యువరాజు మీది వలపుచే మాదానీనితో విరోధపడి మారువేషమున నీమె మనసీమ చేరుకొన్నది. తరువాతి యుదంతము లన్నియు మీకుఁ దెలియనేతెలియును.

రామా౹పె — అయినచో నీమె యువరాజును హత్య గావించుటకు కెందుల కుద్యమించినది ?

పే.పెద్దమ్మ — మహామాత్యు లీమెను మొదటినుండియు ననుమానించి ఈమె యెడ చూపుచు వచ్చిన కాఠిన్యమునకు ఈమె ఎన్నియో పర్యాయము లాత్మహత్య సంకల్పించుకొనగా నేను ధైర్యము చెప్పుచువచ్చితిని.

పో.వేమా — అయ్యయ్యో ! పాప మెంత శ్రమపడినది !

పే.పెద్దమ్మ — బాబూ ! ఈమె తొ త్తుగ ముక్కుపట్టని ముత్యము. "ఎట్లయినను యువరాజుగారి సన్నిధిని ప్రాణమును విడువ గలిగినచో ధన్యురాల"నని ఈమె నాతో పదేపదే చెప్పుచుండెడిది.

పో.వేమా — ఈమె యభిమానమునకు అమాత్యుల యనుమానమునకు సరిపోయినది. ఇప్పు డీ యుదంతము పూర్వాపరసందర్భములతో చక్కగ నతుకుచున్నది. ఇక చెప్ప నక్కరలేదు.

పే.పెద్దమ్మ — ఈ సంగతి ప్రభువులకు విన్నవించుటకయి నేను తొందర పడితిని. ప్రభువులు నన్ను మన్నింపవలెను.

పో.వేమా — అవ్వా! నీవు మమ్ము దురితసముద్రమునుండి యుద్ధ రించితివి. (రామాప్రెగ్గడతో) మనమకుటాగ్రమున ధరింపవలసిన మాణిక్యమును నేలను బెట్టి కాలను రాయుటకు సిద్ధపడితిమిగదా?

రామాప్రె — (అనపోతారెడ్డితో) కుమారా! నా యనుమానమే పరభూత మయినది. నీ సాహసమే విజయమొందినది. (విజయాంబతో) తల్లీ! నీవు నన్ను క్షమింపవలయును.

అనపోతా — రాజక్షేమమును గూర్చి మీరు వహించిన దీక్షయే మీ కఠిన వర్తనమునకు కారణమని యీమె గ్రహింపకపోయినదా?

పో.వేమా — సార్వభౌముని సన్నిహితబంధువును కోడలుగ గైకొను భాగ్యము లభించునని కలలోనైన ననుకొనలేదు. తల్లీ! నీవు మా కులదేవతవు. కుమారా!

(అని అనపోతారెడ్డి వైపును, మంత్రివైపును జూచును).

రామాప్రె — ఇరువురయెడను చేసిన ద్రోహమునకు ఇరువురను నేనే సంధానింతును.

(అని విజయాంబ దక్షిణ హస్తమును దెచ్చి అనపోతారెడ్డి చేతిలో నుంచును. అందరును పూవులు చల్లుదురు,)

ర్రాప్రెగ్గ — కుమారా! మీ యిరువురి కల్యాణ మండపమే జాతికింగూడ కల్యాణమండప మగుగాక!

పంటలులేని యీ భరతవర్షపు భాగ్యము మోసులెత్త, మి
న్నంటగ జూచుకోరికల నాంధ్రియశోరమ పుల్కరింప, మా
వంటి స్వధర్మరక్షులకు పండువుగా, విజయాంబికా మనో
మంటప మెక్కి పంటకులమండన! యాంధ్రధరిత్రి నేలుమా!

అన. విజ — మహాకవుల యాశీర్వాదమును శిరసావహించు చున్నారము.

ఎర్రాప్రెగ్గ — కుమారా ! వివాహమునకు ధరించిన దీక్ష వస్త్రములే
దేశసేవకుగూడ మీ దంపతులకు దీక్షావస్త్రము లగుగాక !

పెరదేశములయందు పరతంత్రబడబాగ్ని
తనజన్మభూమి స్వాతంత్ర్యలక్ష్మి,
పెరదేశములయందు పీనుంగుపెంటలు
తన మాతృభూమిలో జనసమృద్ధి;
పెరదేశములయందు కరవుకాటకములు
తనతల్లి యొడిలోన గనకవృష్టి ;
పెర దేశములయందు విషవాయుపూరంబు
తనదేశమందు చందనసమీర ;

మిట్టి జాతీయతను నిరసించివైచి
"యాత్మవత్సర్వభూతాని" యనుచు బలుకు
భరతజాతీయసందేశభరము దాల్చి
నాంధ్రసామ్రాజ్యనిర్మాత వగుము తండ్రి !

అన.విజ — మహాకవీ ! వేదమంత్ర తుల్యమయిన మీ
పవిత్రోపదేశమును పదే పదే జపించుకొందుము

భరతమాతకు ముద్దులపట్టి, మమ్ము
గన్నతల్లి ; కవీంద్రుల కల్పవల్లి ;
బ్రహ్మవిద్యాధిరాజులపాలవెల్లి ;
యాంధ్రిమాతకు మంగళ మగునుగాక !

(తెర పడును)

సమాప్తము.